


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 340 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు సోమవారం 10 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :340 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE MON 10 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## కాన్వాయ్ ఆపి.. ప్రకాశం బ్యారేజీని పరిశీలించిన సీఎం చంద్రబాబు

- విజయవాడలో ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు
- తిరిగి ఉండవల్లి వెళుతూ ప్రకాశం బ్యారేజి వద్ద ఆగిన వైనం
- డెల్టా ఆయకట్టుకు 7,158 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామన్న అధికారులు
- పట్టిసీమ జలాలతో కృష్ణా డెల్టాకు నీటి కొరత తీరిందన్న ముఖ్యమంత్రి

- మిగతా 2లో



## రాజమండ్రి ప్రమాద ఘటనలో గాయపడిన ప్రియాంక మృతి

- రాజమండ్రి రోడ్డు ప్రమాద బాధితురాలు, మెడికో ప్రియాంక చికిత్స పొందుతూ కన్నుమూత
- సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన వైనం
- మరణాన్ని ధ్రువీకరించిన వైద్యులు
- ప్రమాదానికి కారణమైన ఇద్దరు నిందితులు ఇప్పటికే అరెస్ట్

పెన్ పవర్ డెస్క్:రాజమండ్రిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెడికో ప్రియాంక మృత్యువుతో పోరాడి ఓడిపోయింది. గత ఐదు రోజులుగా సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె శుక్రవారం తుదిశ్వాస విడిచింది. ఓ వైద్యురాలిగా ఎంతో భవిష్యత్తు ఉన్న ప్రియాంక అర్ధాంతరంగా తనువు చాలించడంతో ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.వివరాల్లోకి వెళితే, ఆగస్టు 3వ తేదీన తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలోని ప్రసాదిత్యమాల్ ప్రాంతంలో ప్రియాంక తన స్కూటర్‌పై వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపిన సురవరపు దశ్వంత్,

- మిగతా 2లో

## ప్రియాంక మృతి తీవ్రంగా కలచివేసింది.. నిందితులకు కఠిన శిక్షలు తప్పవు:



పెన్ పవర్ డెస్క్:రాజమండ్రిలో యువకుల తీవ్ర నిర్లక్ష్యం, మద్యం మత్తు కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వైద్య విద్యార్థిని ప్రియాంక మృతి చెందడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని, ఎంతో భవిష్యత్ ఉన్న ఒక యువ వైద్యురాలు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆయన అన్నారు. ఈ దుర్ఘటనపై స్పందించిన

- మిగతా 2లో


## ఆదివాసీలతో కలిసి డప్పు కొట్టిన చంద్రబాబు..
## ఉత్సాహంగా థింసా స్టెప్పులేసిన సీఎం

- అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- గిరిజన మహిళలతో కలిసి థింసా నృత్యం, డప్పు కొట్టి అలరించిన సీఎం
- దేశానికి ఉన్నట్టే ప్రతి పౌరుడికీ వ్యక్తిగత విజన్ ఉండాలని పిలుపు
- 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే తన సంకల్పమని స్పష్టం చేసిన చంద్రబాబు
- నిబద్ధతతో పనిచేయడమే నిజమైన దేశభక్తి అని ఉద్ఘాటన



పెన్ పవర్ డెస్క్:అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ వారితో మమేకమయ్యారు. డప్పు వాయిస్తూ, థింసా నృత్యకారులతో కలిసి అడుగులు వేస్తూ అందరినీ ఉత్సాహపరిచారు. ఆదివారం విజయవాడలోని అంబేడ్కర్ కళావేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన చంద్రబాబుకు గిరిజన మహిళలు, మంత్రి సంధ్యారాణి, ఇతర నేతలు ఘనస్వాగతం పలికారు. సంప్రదాయ థింసా నృత్యం, డప్పు వాయిద్యాల నడుమ సీఎం వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా డప్పు చేతబట్టి వాయించి సభలో కొత్త ఉత్తేజం నింపారు.అంతకుముందు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన, ప్రతి పౌరుడూ దేశం, రాష్ట్రం, గ్రామం, కుటుంబం కోసం ఓ సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రకృతిని ఆరాధిస్తూ, సంప్రదాయాలను కాపాడుతున్న గిరిజనులకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సాధిస్తారని కొనియాడారు. సామాన్య ఆదివాసీ మహిళ ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతి స్థాయికి ఎదగడమే దీనికి నిదర్శనమని గుర్తుచేశారు. "మన సంకల్పమే మనకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చి ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది. అబ్దుల్ కలాం, ఎన్టీఆర్, ప్రధాని మోదీ వంటి ఎందరో సామాన్యులే సంకల్ప బలంతో అసాధారణ విజయాలు సాధించారు" అని చంద్రబాబు అన్నారు. "నేను, నా దేశం, నా రాష్ట్రం అనే భావనతో ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్

- మిగతా 2లో



## దామచర్ల తానే రాజు తానే మంత్రి అనుకుంటున్నారు

- ఒంగోలులో టీడీపీ, జనసేన నేతల మధ్య ముదిరిన వివాదం
- ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌పై జనసేన నేత బాలినేని తీవ్ర ఆరోపణలు
- ఇసుక, మైనింగ్, వైన్‌లో ఎమ్మెల్యేకు వాటాలు ఉన్నాయని ఆరోపణ
- సీఎం చంద్రబాబు జోక్యం చేసుకుని విచారణ జరపాలని డిమాండ్
- పొత్తు ధర్మం వల్లే ఇంతకాలం ఓపిక పట్టామని, ఇక చూస్తూ ఊరుకోబోమని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:అధికార కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన తెలుగుదేశం, జనసేన మధ్య ప్రకాశం జిల్లా ఒంగోలులో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఒంగోలు నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, జనసేన నేత బాలినేని శ్రీనివాసరెడ్డి వర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా వైరం ముదిరింది. తాజాగా ఎమ్మెల్యే

- మిగతా 2లో

## పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ..
## రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందజేత

- నల్లబెల్లిలో దివంగత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ
- హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన కేసీఆర్
- రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం చెక్కులు అందజేత
- సుదర్శన్‌రెడ్డితో అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగం
- పార్టీ అండగా ఉంటుందని కుటుంబానికి భరోసా

పెన్ పవర్ డెస్క్:బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ వరంగల్ జిల్లా నల్లబెల్లిలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి, వారికి పార్టీ

- మిగతా 2లో





## రష్యా నుంచి భారత్‌కు రైలు మార్గం.. సరికొత్త కారిడార్‌పై భారీ ప్లాన్!

- భారత్‌తో రైల్వే కనెక్టివిటీ ఏర్పాటుకు రష్యా ప్రయత్నాలు
- హిందూ మహాసముద్రానికి ప్రత్యామ్నాయ భూమార్గంపై దృష్టి
- తుర్క్‌మెనిస్థాన్, ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్, పాక్ మీదుగా మార్గం పరిశీలన
- కీలక సముద్ర జలసంధులపై ఆధారపడటం తగ్గించుకోవడమే లక్ష్యం
- ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని స్పష్టం చేసిన రష్యా

పెన్ పవర్ డెస్క్:భారత్‌తో నేరుగా రైల్వే కనెక్టివిటీని ఏర్పాటు చేసి, తద్వారా హిందూ మహాసముద్రానికి భూమార్గం ద్వారా చేరుకునే అవకాశాలపై రష్యా అన్వేషిస్తోంది. ఈ భారీ ప్రాజెక్టుపై మాస్కో తీవ్రంగా దృష్టి సారించిందని, ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను అభివృద్ధి చేయడంలో భాగంగా ఈ ప్రణాళికను పరిశీలిస్తున్నామని రష్యా ఉప ప్రధాని

- మిగతా 2లో

## ఇజ్రాయెల్‌లో మిలిటరీ సెలవులు రద్దు... ఇరాన్‌పై దాడుల కోసమేనా.?



పెన్ పవర్ డెస్క్:ఇజ్రాయెల్ లో సైనికులకు ఉన్న అన్ని సెలవుల ను ఆ దేశ ఆర్మీ రద్దు చేసినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే సెలవుల్లో ఉన్న వారు వెంటనే తిరిగి సైన్యంలో చేరాలని ఆదేశాలు జారీ చేసింది.

- మిగతా 2లో

## బ్రహ్మోస్‌కు ప్రపంచవ్యాప్తంగా పెరిగిన గిరాకీ.. కొనుగోలుకు క్యూ కడుతున్న దేశాలు!

- ఆపరేషన్ సిందూర్‌తో బ్రహ్మోస్‌కు అంతర్జాతీయంగా భారీ డిమాండ్
- పాక్ వద్ద ఉన్న చైనా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను విజయవంతంగా ఛేదించిన క్షిపణి
- వియత్నాం, ఇండోనేషియాతో వందల మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు ఖరారు
- పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా దేశంలోని నాలుగు కేంద్రాల్లో ఉత్పత్తి వేగవంతం
- భవిష్యత్తులో జలాంతర్గత, సూక్ష్మ వేరియంట్ల అభివృద్ధిపై శాస్త్రవేత్తల దృష్టి

పెన్ పవర్ డెస్క్:భారత అమ్ములపొదిలోని బ్రహ్మోస్ సూ పర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణికి అంతర్జాతీ యంగా గిరాకీ అమాంతం పెరిగింది. ముఖ్యంగా, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఈ క్షిపణి చూపిన అద్భుతమైన పనితీరు, దాని కచ్చితత్వం, విధ్వంసక శక్తి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించాయి. ఈ ఆపరేషన్ తర్వాత బ్రహ్మోస్ కొనుగోలుకు పలు దేశాలు తీవ్ర ఆసక్తి చూపుతుండగా,




- మిగతా 2లో

## మమతా బెనర్జీ కారుపై దాడి

పెన్ పవర్ డెస్క్:పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి చేదు అనుభవం ఎదురైంది. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని ఓ టీఎంసీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న ఆమె వాహనాన్ని నిరసనకారులు చుట్టుముట్టారు. ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కారుపై బురద చల్లడంతోపాటు చెప్పులు, రాళ్లు విసిరినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను మమతా బెనర్జీ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రం గూండాల

- మిగతా 2లో



# కాన్వాయ్ ఆపి.. ప్రకాశం బ్యారేజీని పరిశీలించిన సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ (ఆగస్టు 9) విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. విజయవాడలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని, తిరిగి ఉండవల్లిలోని తన నివాసానికి వెళుతున్న సమయంలో, మార్గమధ్యంలో తన కాన్వాయ్‌ను బ్యారేజీపై కొద్దిసేపు నిలిపివేశారు. బ్యారేజీ వద్ద నీటి లభ్యత, డెల్టాకు నీటి విడుదల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఈ సీజన్‌లో ఇప్పటివరకు 17.52 టీఎంసీల గోదావరి జలాలను విజయవంతంగా కృష్ణా నదికి తరలించినట్లు జలవనరుల శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరోవైపు, ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరదల కారణంగా ఇదే సీజన్‌లో సుమారు 521 టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వృథాగా కలిసిపోయిందని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు సమృద్ధిగా కృష్ణా నదికి చేరుతున్నాయని, ఈ నేపథ్యంలో ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా డెల్టాలోని ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీటిని అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నీటి యాజమాన్యాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి డెల్టాలోని వివిధ కాలువలకు మొత్తం 7,158 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందులో కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 3,928 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 3,115 క్యూసెక్కులు, గుంటూరు ఛానల్‌కు 115 క్యూసెక్కుల చొప్పున నీటిని అందిస్తున్నట్లు వారు ముఖ్యమంత్రికి నివేదించారు.

## ఎడిటర్ వ్యూ

# ఏపీ, తెలంగాణ రాష్ట్రాలపై ఎల్ నినో ఎఫెక్ట్... నీటి ఇబ్బందులు తప్పవా?

ఎల్ నినో ప్రభావం తెలుగు రాష్ట్రాలపై పడుతోంది. ప్రాజెక్టులకు వరద నీరు చేరుతున్నప్పటికీ వాటిని వదిలే విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలకు పెద్ద టాస్క్ కానుంది. ఇప్పుడున్నపరిస్థితుల్లో సాగునీటికి ప్రాధాన్యం ఇచ్చే అవకాశం లేదు. కేవలం తాగునీరు, పశువులకు మాత్రమే అందించగలుగుతామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎల్ నినో ఎఫెక్ట్ తో ఈసారి రెండు రాష్ట్రాలు రైతులు ఇబ్బందులు పడే అవకాశాలున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద నీరు చేరుతున్నప్పటికీ ఇంకా పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకోలేదు. అదే సమయంలో గేట్లు కూడా ఎత్తలేదు. దీంతో జలవిద్యుత్తు కూడా ఇప్పటి వరకూ శ్రీశైలం ఎడమ, కుడి జల విద్యుత్తు కేంద్రాల్లో ప్రారంభం కాలేదు.

**అనుకున్న స్థాయిలో...**

ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల వానలు కురిసినప్పటికీ అనుకున్న స్థాయిలో పడలేదు. దీంతో గోదావరికి కొంత వరద నీరు చేరినా అవి రైతులకు వ్యవసాయం కోసం చేరే అవకాశాలు కనిపించడం లేదు. గోదావరి, కృష్ణా నదుల్లో ప్రస్తుత్తం ఉన్న నీటి నిల్వలను సాగుకు వదిలే అవకాశం లేదని ఏపీ వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. కేవలం తాగునీరుకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తామని, అలాగే పశు వులకు అవసరమైన నీటిని అందించాలని ప్రభుత్వం నుంచి సాగునీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశాలు అందాయి. ఎల్ నినో ప్రభావంతో రాయలసీమ, ఉత్తరాంధ్రలో కరువు చాయలు ఇప్పటికే అలుముకున్నాయని ప్రభుత్వం చెబుతుంది.

**సాగర్ ఆయకట్టు కింద...**

ఇక తెలంగాణలోనూ వానలు ఏపీతో పోల్చకుంటే కొద్దిగా పరవాలేదు. జూరాల ప్రాజెక్టుకు నీరు చేరింది. గోదావరి నదికి వరద నీరు రావడంతో కొంత ఆయకట్టు కింద ఉన్న రైతులకు సాగు నీరు అందే అవకాశముంది. కాళేశ్వరం, మేడిగడ్డ, శ్రీరామ్ సాగర్ తో పాటు జూరాల ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ ఇంకా నీరు సాగుకు విడుదల చేయలేదు. ఇక నాగార్జున సాగర్ కు అయితే నీరు ఇంకా చేరక దాని ఆయకట్టు రైతులు వ్యవసాయపరంగా ఇబ్బందులు పడుతున్నారు. అందుకే ప్రభుత్వం సాగర్ జలాశయం వద్ద ఈ నెల 10న వరుణయాగాన్ని కూడా చేపట్టింది. అంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వానలు కురుస్తున్నాయే తప్ప అది సాగుకు ఉపయోగం లేని వానలని అధికారులు చెబుతున్నారు. రైతులు మాత్రం కొంత భూగర్భ జలాలు నిండటంతో ఖరీఫ్ సాగును ప్రారంభించారు.

# రష్యా నుంచి భారత్‌కు రైలు మార్గం.. సరికొత్త కారిడార్‌పై భారీ ప్లాన్!

- మొదటి పేజి తరువాయి

మరాత్ ఖుస్నుల్లిన్ స్వయంగా వెల్లడించారు. రష్యా వార్తా సంస్థ 'టాస్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ కీలక విషయాలను తెలిపారు.
కీలకమైన సముద్ర మార్గాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని ఖుస్నుల్లిన్ ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ముఖ్యంగా, బోస్ఫరస్ జలసంధి, హర్మూజ్ జలసంధి వంటి అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన మార్గాలలో ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, వాటికి ప్రత్యామ్నాయంగా భూమార్గ రవాణా కారిడార్లను అభివృద్ధి చేయాలని రష్యా భావిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రపంచ చమురు వాణిజ్యంలో దాదాపు 25 శాతం, ఎల్ఎన్‌జీ రవాణాలో 20 శాతం హర్మూజ్ జలసంధి నుంచే జరుగుతుంది. ఈ మార్గాల్లో ఉండే ఉద్రిక్తతలు, ఇబ్బందులు తమ దేశ రవాణా వ్యవస్థపై ప్రభావం చూపకూడదనేది రష్యా వ్యూహంగా కనిపిస్తోంది. ఈ ప్రణాళికలో భాగంగా, రష్యా నుంచి బయలుదేరి తుర్క్‌మెనిస్థాన్, ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మీదుగా భారత్‌కు చేరుకునేలా ఒక రైల్వే కారిడార్‌ను నిర్మించడం ఒక ఆచరణీయమైన మార్గంగా ఖుస్నుల్లిన్ పేర్కొన్నారు. అయితే, భారత్‌కు చేరువయ్యేందుకు ఏ మార్గమైనా తాము పరిశీలించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదన కేవలం ప్రాథమిక అన్వేషణ దశలోనే ఉంది. రైల్వే మార్గం, ప్రయాణికుల రైలు సర్వీసులు, టికెట్ ధరలు లేదా ప్రాజెక్టు ప్రారంభ తేదీ వంటి వివరాలేవీ ఇంకా ఖరారు కాలేదని ఆయన తెలిపారు. ఈ రైల్వే కారిడార్ వాస్తవరూపం దాల్చితే రష్యాకు, భారత్‌కు ఇరు దేశాలకూ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. సముద్ర మార్గాలపై పూర్తిగా ఆధారపడకుండా, హిందూ మహాసముద్రం వైపు తమ సరుకులను రవాణా చేయడానికి రష్యాకు ఇది మరో ముఖ్యమైన మార్గాన్ని అందిస్తుంది. అదే సమయంలో, మధ్య, దక్షిణాసియాతో రష్యాకు భూమార్గ కనెక్టివిటీ మరింత బలోపేతం అవుతుంది. భారత్‌కు కూడా ఈ కారిడార్ ద్వారా రష్యా, మధ్య ఆసియా దేశాలతో వాణిజ్య, రవాణా సంబంధాలు మెరుగుపడతాయి. ప్రజల రాకపోకలు పెరిగి పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. అయితే, ఈ ప్రతిపాదన ఆచరణలోకి రావడం అంత సులభం కాదు. ఈ మార్గం పలు దేశాల గుండా వెళ్లాల్సి ఉండటం, భారీగా మౌలిక సదుపాయాలు కల్పించాల్సి రావడం వంటి సవాళ్లు ఉన్నాయి. ముఖ్యంగా, రవాణా, భద్రత, సరిహద్దుల వద్ద సమన్వయం వంటి అనేక క్లిష్టమైన అంశాలు ఈ ప్రాజెక్టుతో ముడిపడి ఉన్నాయి. అయినప్పటికీ, ఇన్ని సవాళ్లు ఉన్నా, భారత్‌తో నేరుగా భూమార్గం ద్వారా కనెక్ట్ కావాలన్న రష్యా ఆలోచన వ్యూహాత్మకంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ఇజ్రాయెల్‌లో మిలిటరీ సెలవులు రద్దు... ఇరాన్‌పై దాడుల కోసమేనా.?

- మొదటి పేజి తరువాయి

దీంతో ఇజ్రాయెల్ మళ్లీ ఇరాన్‌పై కొత్త దాడులు ప్రారంభించనుందా అనే అనుమానం వ్యక్తమవుతోంది. ఇరాన్‌పై మొదటిసారి దాడులు చేపట్టడానికి కొన్ని గంటల ముందు కూడా ఆ దేశం సైనికులకు ఇటువంటి ప్రకటనే చేసింది. దీంతో ఇప్పుడు కూడా పెద్ద స్థాయిలో దాడులు చేపట్టడానికి ఆ దేశ సైన్యం సిద్ధమయ్యే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. యుద్ధం కారణంగా గగనతల రక్షణ వ్యవస్థల కొరత ఏర్పడుతుండడంతో దాడులను ఆపివేయాలని అమెరికా భావిస్తోంది. అయితే నెతన్యాహు (చీమ్ఖుఅమ్ఖుష్ట్రబ) మాత్రం యుద్ధం కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నారని స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. అమెరికా సాయం లేకుండా సొంతంగా టెహ్రాన్‌పై విరుచుకుపడడానికి (ఽౌతీఅఎవం ాఅ ×తీుఅ) సైన్యం సన్నాహాలు కూడా ప్రారంభించినట్లు తెలిపాయి. ఇరాన్‌లోని కీలక నేతలు, ఐఆర్‌జీసీ అధికారులే లక్ష్యంగా దాడులు చేయడానికి ఇప్పటికే నెతన్యాహు సైనికాధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

ట్రంప్ శాంతి ప్రణాళికలను వ్యతిరేకించిన నెతన్యాహు..
ఇరాన్‌తో యుద్ధం ముగింపు, గాజాలో దాడుల నిలుపుదల కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ (ఐశీఖుశ్రీ౦ ఎతీబఎజూ) ప్రతిపాదించిన
15 పాయింట్ల ప్రణాళికను నెతన్యాహు వ్యతిరేకించారు. గాజా విషయంలో అగ్రరాజ్య ప్రతిపాదనలను అంగీకరించబోమని.. హమాస్ పూర్తిగా ఆయుధాలు విడిచిపెట్టేంతవరకు వెనక్కి తగ్గబోమని ప్రకటించారు.

**దాడులు చేస్తే.. ప్రతీకారం తీర్చుకుంటాం: ఇరాన్**

ఇజ్రాయెల్ మరోసారి తమపై దాడి చేస్తే.. తీవ్ర స్థాయిలో విరుచుకుపడతామని ఇరాన్ శనివారం హెచ్చరించింది. టెల్ అవీవ్‌లోని చమురు రిఫైనరీలు, కీలక కార్యాలయాలను లక్ష్యం చేసుకుంటామని పేర్కొంది. వ్యూహాత్మక హర్మూజ్ ప్రాంతం నుంచి సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని అమెరికాకు సూచించింది. ఇరాన్‌పై యుద్ధాన్ని శాశ్వతంగా ముగించాలని.. దాడుల కారణంగా జరిగిన నష్టానికి పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది.

# మమతా బెనర్జీ కారుపై దాడి

- మొదటి పేజి తరువాయి

చేతుల్లోకి వెళ్లిపోయిందని మండిపడ్డారు. బిర్జూ అనే టీఎంసీ కార్యకర్తను ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు. పోలీసు కస్టడీలో ఉన్న సమయంలోనే మృతి చెందాడు. తన భర్తను లాకప్‌లో కొట్టడం వల్లే ప్రాణాలు కోల్పోయాడని ఆయన భార్య ఆరోపించారు. ఈ క్రమంలోనే బిర్జూ కుటుంబాన్ని పరామర్శించేందుకు మమత బయల్దేరారు. ఆమె వెంట ఎంపీలు కల్యాణ్ బెనర్జీ, డోలా సేన్ ఉన్నారు. మార్గమధ్యంలో నిరసనకారులు ఆమె వాహనాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. ఈ వ్యవహారం అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది.

**పిల్లల భవిష్యత్తు కంటే మంత్రి పదవి ముఖ్యమేం కాదు: ధర్మేంద్ర ప్రధాన్**

"నా కారుపై చెప్పులు, బురద విసిరారు. రాళ్లు, ఇటుకలతో దాడి చేశారు. నా తల పగిలిపోయి ఉండేది. ఇది ముమ్మాటికీ కుట్రే. నేను వస్తున్నానని పోలీసులకు ముందే చెప్పాను. అయినప్పటికీ ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోలేదు. నన్ను లక్ష్యంగా చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గూండాలను వాడుకుంటోంది" అని మమత ఆరోపించారు. అయితే, ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకే మమత అక్కడికి వెళ్లారని భాజపా ఆరోపించింది. ఆమె రాకపై స్థానికులు నిరసన తెలిపారని పేర్కొంది.

# పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ.. రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందజేత

- మొదటి పేజి తరువాయి

అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ ప్రకటించిన రూ.2.25 కోట్ల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను కేసీఆర్ స్వయంగా సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. నల్లబెల్లిలోని నివాసానికి చేరుకున్న కేసీఆర్, తొలుత సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సుదర్శన్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. సుదర్శన్‌రెడ్డి అత్యంత సాదాసీదా జీవితం గడిపారని, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మంచి నేత అని కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రకటించిన ఆర్థిక సాయంలో భాగంగా సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లల పేరున చెరో రూ.1 కోటి, ఆయన తల్లి అమృతమ్మ సంరక్షణ కోసం రూ.25 లక్షల చెక్కులను కేసీఆర్ అందించారు. పిల్లల చదువులు, భవిష్యత్తుతో పాటు కుటుంబ
సంక్షేమ బాధ్యతలను పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ రాక సందర్భంగా నల్లబెల్లికి బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసం వద్ద జనం కిక్కిరిసిపోవడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి, పరిస్థితిని అదుపులోకి తెచ్చి కేసీఆర్ కాన్వాయ్‌కు దారి కల్పించారు. కేసీఆర్ వెంట పలువురు పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# బ్రహ్మోస్‌కు ప్రపంచవ్యాప్తంగా పెరిగిన గిరాకీ.. కొనుగోలుకు క్యూ కడుతున్న దేశాలు!

- మొదటి పేజి తరువాయి

ఇప్పటికే కొన్ని దేశాలతో భారీ ఒప్పందాలు కూడా ఖరారయ్యాయి. 'ది వీక్' పత్రిక ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం, ఈ క్షిపణి కొనుగోలుకు చర్చలు వేగవంతమయ్యాయి. 2022 జనవరిలో ఫిలిప్పీన్స్‌తో 375 మిలియన్ డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్న భారత్, ఆపరేషన్ సిందూర్ తర్వాత మరిన్ని విజయాలు సాధించింది. వియత్నాం సుమారు 629 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని ఖరారు చేయగా, ఇండోనేషియా కూడా 200 నుంచి 300 మిలియన్ డాలర్ల మధ్య విలువైన ఒప్పందాన్ని ఖరారు చేసుకుంది. యూరప్, పశ్చిమాసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికాకు చెందిన డజనుకు పైగా దేశాలు కూడా బ్రహ్మోస్ కొనుగోలుపై ఆసక్తి వ్యక్తం చేస్తున్నాయి.

**ఆపరేషన్ సిందూర్‌తో పెరిగిన ప్రతిష్ఠ**

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే), పాకిస్థాన్‌లోని కీలక ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా, భారత వాయుసేన విమానాలు అంతర్జాతీయ సరిహద్దు దాటకుండానే సుమారు 15 బ్రహ్మోస్ క్షిపణులను పాక్ సైనిక స్థావరాలపై ప్రయోగించాయి. ఈ దాడుల కచ్చితత్వం, తీవ్రత పాకిస్థాన్‌ను తీవ్రంగా దెబ్బతీశాయి. ముఖ్యంగా, పాకిస్థాన్ మోహరించిన చైనా నిర్మిత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను బ్రహ్మోస్ విజయవంతంగా ఛేదించడం ఒక కీలక పరిణామం. ఈ క్షిపణి దాడుల ధాటికి తట్టుకోలేకే పాకిస్థాన్ వెంటనే కాల్పుల విరమణకు పిలుపునిచ్చిందని నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామమే బ్రహ్మోస్‌పై ప్రపంచ దేశాలకు నమ్మకాన్ని పెంచింది.

**పెరిగిన ఉత్పత్తి.. భవిష్యత్ ప్రణాళికలు**

పెరుగుతున్న దేశీయ, అంతర్జాతీయ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని భారత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచింది. హైదరాబాద్, నాగ్‌పూర్, పిలానీలతో పాటు ఇటీవల లక్నోలో కొత్తగా ప్రారంభించిన ప్లాంట్‌లో కూడా ఉత్పత్తి మొదలైంది. ప్రస్తుతం ఈ నాలుగు కేంద్రాల్లో నెలకు కనీసం నాలుగు క్షిపణులను తయారు చేసే సామర్థ్యం ఉండగా, దీనిని మరింత విస్తరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత నావికాదళంలోని ప్రతి ప్రధాన యుద్ధనౌక, వాయుసేనలోని ప్రతి ఫైటర్ జెట్‌ను బ్రహ్మోస్‌తో సన్నద్ధం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**బ్రహ్మోస్ ప్రస్థానం**

బ్రహ్మోస్ ప్రాజెక్టుకు 1997లో అంకురార్పణ జరిగింది. అప్పటి డీఆర్‌డీఓ చీఫ్ ఏపీజే అబ్దుల్ కలాం నేతృత్వంలోని ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భూమికి సమీపంగా ప్రయాణించే క్రూయిజ్ క్షిపణి లోటును గుర్తించారు. ఈ క్రమంలోనే రష్యాతో కలిసి బ్రహ్మోస్ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. డీఆర్‌డీఓ, రష్యాకు చెందిన ఎన్‌పీఓ మషినోస్ట్రోయేనియా (ఛీూ మీంష్ప్రఅఅశీరీతీశీఎవఅఋఖు) సంయుక్త భాగస్వామ్యంతో 'బ్రహ్మోస్ ఏరోస్పేస్' ఏర్పడింది. తొలినాళ్లలో 'పీజే-10' అనే కోడ్‌నేమ్‌తో అత్యంత రహస్యంగా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేశారు. మరోవైపు, బ్రహ్మోస్‌లో కొత్త వేరియంట్ల అభివృద్ధిపై కూడా శాస్త్రవేత్తలు దృష్టి సారించారు. నీటి అడుగున ప్రయోగించే సామర్థ్యమున్న వెర్షన్, తేలికైన మినీ వేరియంట్‌ను రూపొందించే పనులు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో బ్రహ్మోస్‌ను తయారు చేసి, తేజస్, ఎల్‌సీఏ ఎంకే 2 వంటి దేశీయ యుద్ధ విమానాలకు అనుసంధానించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇది రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ చేస్తున్న ప్రయత్నాలకు మరింత బలాన్ని చేకూర్చనుంది.

# ఆదివాసీలతో కలిసి డప్పు కొట్టిన చంద్రబాబు.. ఉత్సాహంగా ధింసా స్టెప్పులేసిన సీఎం

- మొదటి పేజి తరువాయి

సాధించాలనేది నా సంకల్పం" అని స్పష్టం చేశారు. ఒక రైతు పంట పండించినా, ఒక విద్యార్థి బాగా చదివినా, ఉద్యోగి నిబద్ధతతో పనిచేసినా అదంతా దేశ నిర్మాణంలో భాగమేనని ఆయన వివరించారు. "వ్యక్తిగతంగా విజయం సాధించడం కూడా దేశ నిర్మాణంలో భాగమే. పనిచేసే ప్రతి వ్యక్తీ సమాజానికి ఆస్తి. అందరి గెలుపే దేశం గెలుపు" అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' దార్శనికతకు అనుగుణంగా, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత విజన్‌తో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రియాంక మృతి తీవ్రంగా కలచివేసింది.. నిందితులకు కఠిన శిక్షలు తప్పవు:

- మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి, ప్రియాంక మృతికి కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. "తమ నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్‌తో ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చూస్తాం. ఈ విషయంలో ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం. నిందితులపై కఠినమైన సెక్షన్లు నమోదు చేసి, వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాం" అని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఘటనకు కారణమైన యువకులను ఇప్పటికే అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు ఆయన గుర్తుచేశారు. ప్రియాంక కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన చంద్రబాబు, ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులను అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు. యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, క్షణికావేశంలో చేసే తప్పులు ఇతరుల జీవితాలను నాశనం చేస్తాయని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

# దామచర్ల తానే రాజు తానే మంత్రి అనుకుంటున్నారు

- మొదటి పేజి తరువాయి

దామచర్ల తీరుపై బాలినేని శ్రీనివాసరెడ్డి తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేయడంతో ఈ వివాదం మరింత ముదిరింది. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలై, ఆ తర్వాత జనసేనలో చేరిన బాలినేని శ్రీనివాసరెడ్డి.. ఎమ్మెల్యే దామచర్లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ఒంగోలు నియోజకవర్గంలో ఎమ్మెల్యే దామచర్ల అరాచకాలు పెరిగిపోయాయి. తానే రాజు, తానే మంత్రి అన్నట్లుగా ఆయన వ్యవహరిస్తున్నారు. ఆయన తీరుతో సొంత పార్టీ టీడీపీ కార్యకర్తలే ఇబ్బందులు పడుతున్నారు" అని బాలినేని ఆరోపించారు. తమ వారిపై అన్యాయంగా కేసులు పెడుతున్నారని, తప్పు చేయని తన వాళ్లను కాపాడుకోలేకపోతే తాను నాయకుడిగా ఉండి ఉపయోగం ఏంటని బాలినేని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటితో ఆగకుండా, ఎమ్మెల్యేపై నేరుగా అవినీతి ఆరోపణలు చేశారు. "ఇసుక, మైనింగ్, వైన్‌లో ఎమ్మెల్యేకు వాటాలు ఉన్నాయి. ఆయనకు ప్రతిరోజూ మామూళ్లు అందుతున్నాయి. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే విచారణకు ఆదేశించాలి. అప్పుడే నిజానిజాలు బయటకు వస్తాయి" అని బాలినేని డిమాండ్ చేశారు. కూటమిలో పొత్తు ధర్మం పాటించాలనే ఉద్దేశంతోనే ఇన్నాళ్లూ తాము మౌనంగా ఉన్నామని, అయితే ఇకపై సహించేది లేదని ఆయన హెచ్చరించారు. "మా ఓపిక నశించింది. ఇకపై మేం, మా కార్యకర్తలు చూస్తూ ఊరుకోం. ఎంతవరకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాం," అని బాలినేని స్పష్టం చేశారు. ఈ బహిరంగ ఆరోపణలతో ఒంగోలులో కూటమి నేతల మధ్య విభేదాలు వీధికెక్కాయి. స్థానిక నాయకుల మధ్య మొదలైన ఈ పోరు, రాష్ట్రస్థాయిలో కూటమి నాయకత్వానికి కొత్త తలనొప్పిగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# రాజమండ్రి ప్రమాద ఘటనలో గాయపడిన ప్రియాంక మృతి

- మొదటి పేజి తరువాయి

ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్ అనే ఇద్దరు యువకులు ఆమె స్కూటర్‌ను ఉద్దేశపూర్వకంగా మూడుసార్లు ఢీకొట్టారు. ఈ ఘటనలో ప్రియాంక తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను రాజమండ్రిలోని స్థానిక ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని కిమ్స్‌కు తరలించారు. అక్కడ ఆమెను కాపాడేందుకు వైద్యులు తీవ్రంగా శ్రమించారు. అయినప్పటికీ ఆమె కోలుకోలేకపోయింది. శుక్రవారం మధ్యాహ్నం 3:25 గంటలకు ప్రియాంక తుదిశ్వాస విడిచినట్టు కిమ్స్ వైద్యులు ప్రకటించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులు దశ్వంత్, ఆండ్రూలను ఇప్పటికే అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు. కాగా, తన కుమార్తె మృతికి కారణమైన వారిపై సాధారణ ప్రమాద కేసు కాకుండా, హత్య కేసు నమోదు చేయాలని ప్రియాంక తండ్రి డిమాండ్ చేశారు. ఇది కేవలం ప్రమాదం కాదని, ఉద్దేశపూర్వకంగా చేసిన హత్యేనని ఆయన ఆరోపిస్తున్నారు. పోలీసులు కూడా సీసీటీవీ ఫుటేజి పరిశీలించిన అనంతరం, కావాలనే ఢీకొట్టినట్టు గుర్తించారు. హత్యాయత్నం సెక్షన్లతో కేసును మరింత పకడ్డందీగా మార్చారు. ప్రియాంక స్వస్థలం తెలంగాణ లోని గద్వాల జిల్లా అయిజ మండలం ఎక్లాస్ పూర్. ఆమె ఎంబీబీఎస్ అనంతరం రాజమండ్రిలో పీజీ చేస్తోంది. ఇప్పుడు ఆమె మృతితో స్వగ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

# నేడు మీకోసం .. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం - జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు

**పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 09**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణంలో నిర్వహి స్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించిన సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.



పెన్ పవర్
మార్కాపురం - ప్రకాశం

# ప్రత్యక్ష ఎన్నికల దిశగా అడుగులు..?

### చైర్మన్ ను ప్రజలే ఎన్నుకునే అవకాశం - ప్రభుత్వ కసరత్తు
### ఇదే జరిగితే ప్రజలే ఎన్నుకొనే ఛాన్స్ -నాయకుల్లో ఉత్కంఠ.. టెన్షన్
### మార్కాపురంలో రాజకీయ సమీకరణాలు మారతాయా?





**మార్కాపురం పెన్ పవర్, ఆగస్టు 9:**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ప్రభుత్వం కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. మున్సిపల్ చైర్మన్, జడ్పీ చైర్మన్ పదవులకు ప్రజలే నేరుగా తీర్పు ఇచ్చేలా ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని అమలు చేయాలని కసరత్తు చేస్తోంది. ఈ ప్రతిపాదనతో మార్కాపురంతో పాటు జిల్లా, రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది.

**ఇప్పటివరకు పరోక్షమే.. 39 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రత్యక్షం**

ఇన్నాళ్లు పంచాయతీ సర్పంచ్ పదవికి మాత్రమే ప్రజలు నేరుగా ఓటు వేసేవారు. మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు వార్డు సభ్యులు, కౌన్సిలర్లు ఎన్నికైన తర్వాత వారి మద్దతుతోనే చైర్మన్, అధ్యక్షులను ఎన్నుకునేవారు. దీనివల్ల అధికారంలో ఉన్న పార్టీలు ప్రతిపక్ష సభ్యులను తమవైపు తిప్పుకునేందుకు అవకాశం ఉండేది. 1987లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత రాజ్యాంగ సవరణతో మళ్లీ పరోక్ష విధానం అమల్లోకి వచ్చింది. ఇప్పుడు దాదాపు 39 ఏళ్ల తర్వాత ప్రభుత్వం మళ్లీ ప్రత్యక్ష విధానం వైపు మొగ్గు చూపుతోంది.

**ప్రత్యక్షం వల్ల స్థిరత్వం.. కానీ ఆందోళనలు కూడా..**

ప్రత్యక్ష ఎన్నికలు అమలైతే ఒకసారి గెలిచిన చైర్మన్ ఐదేళ్ల పాటు ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా పదవిలో కొనసాగుతారు. కౌన్సిలర్ల మద్దతు కోసం పాకులాడాల్సిన అవసరం ఉండదు. ప్రజలకు నేరుగా జవాబుదారీగా ఉండాల్సి ఉంటుంది. దీంతో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని కొందరు అంటున్నారు. అయితే నిధులు, సామాజిక బలం ఉన్నవారికే మళ్లీ అవకాశాలు దక్కుతాయని, సామాన్య కార్యకర్తకు కష్టమవుతుందని మరికొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పార్టీలకు కొత్త తలనొప్పి.. సామాన్యుడికి అవకాశం..**

ప్రత్యక్ష విధానం వస్తే రాజకీయ పార్టీలకు అభ్యర్థుల ఎంపికే పెద్ద సవాలుగా మారుతుంది. 2021లో జరిగిన మార్కాపురం మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ 30 వార్డులు, టీడీపీ 5 వార్డులు, గెలుచుకున్నాయి. మున్సిపల్ చైర్మన్ గా చలంచర్ల బాలమురళీకృష్ణ,వైస్ చైర్మన్ గా అంజమ్మ శ్రీనివాసులు ఎన్నికయ్యారు.కానీ ఇప్పుడు మొత్తం పట్టణాన్నే గెలిపించే సత్తా ఉన్న అభ్యర్థిని నిలబెట్టాల్సి ఉంటుంది. దీంతో ఇప్పటివరకు తెరవెనుక ఉన్న సామాజికంగా బలమైన నేతలకు, సేవా కార్యక్రమాలతో గుర్తింపు తెచ్చుకున్న వారికి కూడా అవకాశం దక్కే ఛాన్స్ ఉంది.

**ఆశావహుల్లో జోష్.. ప్రజల చేతిలో పవర్..**

దీంతో మార్కాపురంలోని అన్ని పార్టీల్లోనూ ఆశావహుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. కౌన్సిలర్ టికెట్ ఆశించి భంగపడిన రెండో శ్రేణి నాయకులు కూడా డైరెక్ట్ గా చైర్మన్ రేసులోకి దూకేందుకు సిద్ధమవుతున్నారు. సిట్టింగ్ కౌన్సిలర్లు, మాజీ చైర్మన్ల కుటుంబ సభ్యులు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన బలమైన నేతలు ఇప్పటి నుంచే ప్రచారానికి తెరలేపుతున్నారు. “మన ఓటుతోనే చైర్మన్” అనే భావన ప్రజల్లో బలంగా వస్తోంది. దీంతో మహిళలు, యువత ఓటు ఈసారి కీలకంగా మారనుంది. ప్రభుత్వం ఇంకా అధికారికంగా ప్రకటన చేయలేదు. కానీ ప్రతిపాదన వెలువడిన దగ్గరి నుంచే మార్కాపురంలో రాజకీయ వేడి పెరిగింది. జీవో వచ్చిన వెంటనే ఇక్కడి రాజకీయాలు రసవత్తరంగా మారడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# రండి బాబు రండి..

### ఇక్కడ చీటీ పాటలు వేయబడును! -దర్జాగా చీటీ పాటల నిర్వహణ
### అనుమతులు లేవు అడిగే వారు లేరు -ఎలాంటి టాక్స్ కట్టాల్సిన పనిలేదు
### సేల్ టాక్స్ లేదు ఇన్కమ్ టాక్స్ లేదు జిఎస్టి లేదు
### కమిషన్లతో దర్జాగా సొమ్ము చేసుకుంటున్న చీటి పాటల నిర్వహకులు
### మాయమాటలతో మోసపోతున్న మధ్యతరగతి కుటుంబాలు
### ప్రతి గల్లీలో చీటీ పాటల వ్యాపారం



**పెన్ పవర్, కంభం ఆగస్టు 9**

రండి బాబు రండి.. మా వద్ద చిట్టి పాటలు వేయండి మేమంటే చాలా నమ్మకం.! ఇతరుల కంటే మోసం చేసే గుణం లేదు . ఎంతోమందికి మాయమాటలు చెప్పి చీటీల వైపు మళ్ళిస్తున్నారు.చీటి పాటల నిర్వహకులు పేట్రేగిపోతున్నారు. ప్రతి గల్లీకి ఇద్దరు ముగ్గురు చీటి పాటలు పెట్టి దర్జాగా నిర్వహిస్తున్నారు. రూ లక్ష నుండి 10 లక్షల వరకు చీటీ పాటలు నిర్వహిస్తున్నారు. 10మంది కలిసి గ్రూపు గా ఒకరి వద్ద చీటీ కట్టడం జరుగుతుంది. అన్ని అనుకూలిస్తే పాట పాడిన వారికి సొమ్ము .పొరపాట్లు జరుగుతే నష్టపోయేది చీటీ కట్టిన వారే ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి. కానీ అడిగే వారు లేరు బోర్డు తిప్పేసిన వారు కూడా ఎంతోమంది ఉన్నారు. వీరికి సేల్ టాక్స్ ,ఇన్కమ్ టాక్స్, జిఎస్టి అనేది లేదు గోప్యంగా నిర్వహిస్తారు .ఈ సొమ్ము ఎక్కడి నుండి వస్తుంది ఎందుకు మోసపోతున్నారు ఇలాంటి ప్రశ్నలు ఎన్నో ఉన్నాయి. చీటీ నిర్వాహకులకు 4నుండి 6 శాతం వరకు కమిషన్ దర్జాగా దోచుకుంటున్నారు. ఈ తంతు ఎక్కడో కాదు. కంభం, కందులా పురం ,లో చీటీ నిర్వాహకులు గల్లీకి ఇద్దరు ముగ్గురు చొప్పున చీటీనిర్వాకులు ఏర్పాటు చేసుకున్నారు . వారి మాయలో పడి పేదలు, ధనవంతులు ,వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాల వారు ఎంతోమంది చీటి పాటలు కట్టి మోసపోయిన వారు ఎంతో మంది ఉన్నారు. ఇతను చాలా నమ్మకస్తుడు చీటి వేసి ఒక్కసారి చూద్దాం ,ఏమౌతుంది లే అని అనేకమంది ముందుకు వస్తున్నారు. రూ 5 లక్షల నుండి 10 లక్షలు 25 లక్షలు వరకు చీటి పాటలు నడుస్తున్నాయి .ప్రతినెల నిర్వాహకుడు కమిషన్ పోను చీటి పాట నిర్వాహకునికి చెల్లించాలి. ఇలా 10 నెలలు 15 నెలలు చీటి పాట డబ్బులు చెల్లించాలి. సానుకూలంగా జరుగుతే పైసల్ చేతికి వస్తాయి లేదంటే నష్టపోయిన వారు ఎంతో మంది ఉన్నారు. చీటి వల్ల లాభమా నష్టమా అనేది ఎవరికి అంతుపట్టదు. మొదటి చీటీ వేలంపాట ద్వారా పాడుతారు మొదటి వ్యక్తికి వచ్చిన కాడికి చెల్లిస్తారు. అనంతరం 2వ చీటీ ఇంత పోతుంది మూడో చిట్టి ఎంత పోతుంది అని మాట మాత్రం చెప్తారు .మాయమాటలతో నమ్మించి ఎంతోమంది మోసపోతున్నారు. చెప్పుకొనలేక చేసేదిలేక చీటీ నిర్వహికులు బోర్డు తిప్పేసిన వారు ఎంతో మంది ఉన్నారు. వాస్తవానికి చీటీ నిర్వాహకులను అడ్డు కట్టేసేవారు లేరు అత్యంత గోప్యంగా ముందుకు సాగిపోతున్నారు .తాము తక్కువ కాదులేని కొంతమంది సైతం చీటి పాటలను నిర్వహిస్తున్నట్టు సమాచారం. బాధితులు మోసపోయినప్పుడే తమ సమస్యను చెప్పుకునేందుకు ముందుకు వస్తున్నారు. ఇలాంటి చీటీ నిర్వాహకులపై ఉక్కు పాదం మోపాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ పథకాలు

### -ఎమ్మెల్యే నాగేశ్వరరావు - మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యం
### - కరేడు పంచాయతీ పెద్దపల్లెపాలెంలో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం
### - అభివృద్ధి, సంక్షేమానికి 55 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడి







ఉలవపాడు పెన్ పవర్, ఆగస్టు 9: కూటమి ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్ల కాలంలో కరేడు పంచాయతీలో 10 కోట్లతో అభివృద్ధి, 45 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు. రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో భాగంగా... పంచాయతీలోని పెద్దపల్లెపాలెం గ్రామంలో ఆదివారం సాయంత్రం ఆయన ప్రచారం చేశారు. రాష్ట్రం, నియోజకవర్గంలో అమలవుతున్న పథకాలు, వాటి కోసం చేసిన ఖర్చును కరపత్రాల ద్వారా గ్రామస్తులకు వివరించారు.గ్రామంలో సీసీ రోడ్లు, స్మశానాల అభివృద్ధి, తాగునీటి పథకం పైపులైన్లు, ఇతర పనుల కోసం 15 లక్షల వరకు ఖర్చు చేసినట్లు నాగేశ్వరరావు చెప్పారు. మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కరేడు పంచాయతీలో మత్స్యకార భరోసా పథకం ద్వారా, 1068 మందికి 4.27 కోట్ల సహాయం అందించినట్లు ఎమ్మెల్యే ఇంటూరి తెలిపారు. బింగినపల్లి నుంచి గ్రామం వరకు తారురోడ్డు దారుణంగా తయారైందని గ్రామస్తులు తెలుపగా త్వరలోనే కొత్త రోడ్డు నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామానికి వచ్చే ఆర్టీసీ బస్సు ట్రిప్పులను పెంచాలని పలువురు కోరారు. గ్రామ యువకుల విజ్ఞప్తి మేరకు, సొంత నిధులతో గ్రామంలో వాలీబాల్ కోర్టు ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రకటించారు. అలాగే గ్రామంలో ఇళ్ల పట్టాల అంశం పెండింగ్ లో ఉందని, సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే అర్హులందరికీ పట్టాలు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. జగన్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నాశనమైందని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే ఒక్కొక్క వ్యవస్థను గాడిలో పెడుతూ ముందుకు వెళుతున్నారని ఎమ్మెల్యే తెలియజేశారు. 16,000 మందికి డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు ఇస్తే, ఏదో జరిగిపోయినట్లు వైసిపి నేతలు గోల చేస్తున్నారని విమర్శించారు. 11 సీట్లకు పరిమితం చేసినా ఆ పార్టీ నేతల్లో మార్పు రాలేదని, ఈసారి కూడా ప్రజలు వారిని తిరస్కరించడం ఖాయమని నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆదాము, క్లస్టర్ ఇంచార్జ్ పోలుబోయిన శ్రీను, గ్రామ నాయకులు గొల్ల పోతు యానాది, రాసాని కృష్ణ, నాంచార్లు, నరసింహం, పార్టీ నాయకులు చెంచురామిరెడ్డి, ఉప్పుటూరి శ్రీను, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అభ్యున్నతి కూటమి ప్రభుత్వం లక్ష్యం

### - రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి
### - ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు - పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 09**

ఆదివాసీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఒంగోలు నగరంలోని గిరిజన భవనంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రి స్వామితోపాటు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, ఇన్చార్జి డిఆర్ఓ మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ముందుగా అల్లూరి సీతారామరాజు, ఇతర గిరిజన వీరుల చిత్రపటాలకు వీరు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ సమర్ధంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎస్టీలకు కేటాయించిన నిధులే దీనికి నిదర్శనం అన్నారు. గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని, ఆర్.ఓ.ఎఫ్. ఆర్. చట్టం కింద గిరిజనులకు 4.55 లక్షల ఎకరాలు కేటాయించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 4152 అత్యంత వెనుకబడిన గిరిజన ఆవాసాలకు ( పి.వి.టి. జీ.లు ) 11 సంక్షేమ పథకాలను విస్తరింప చేశామన్నారు. గిరిజనుల విద్యకు ప్రత్యేక దృష్టి సారించి ఆశ్రమ పాఠశాలలు, ఏకలవ్య పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రూ.198 కోట్లతో 74 గిరిజన పాఠశాలల్లో అదనపు భవనాలు నిర్మించామన్నారు. సికిల్ సెల్ ఎనీమియా బారినపడిన గిరిజనులకు నెలకు పదివేల రూపాయలు చొప్పున పెన్షన్ అందిస్తున్నామన్నారు. గత ఏడాది విశాఖలో యోగాసనాలు, ఇటీవల భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభోత్సవం సందర్భంగా 13,000 మంది గిరిజనుల థింసా నృత్యాలు గిన్నిస్ రికార్డు సాధించాయన్నారు. గిరిజనుల అభివృద్ధికి, వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం పనిచేస్తు న్నట్లు మంత్రి పునరుద్ఘాటించారు. ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ గిరిజనులకు ఎల్లవేళలా అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. 2014-19 సమయంలో ఒంగోలులో రూ.1.35 కోట్లతో గిరిజన భవనాన్ని తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే నిర్మించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ భవనంలో మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు కూడా చర్యలు తీసుకుంటానని చెప్పారు. నగరంలో గిరిజన బాలికలకు ప్రత్యేక హాస్టల్ కూడా నిర్మించేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా గిరిజనులకు సముచిత అవకాశం కల్పిస్తామని జనార్ధన్ చెప్పారు. వెట్టిచాకిరి నుంచి ఇటీవల విముక్తి పొందిన 16 మందికి ఈ సందర్భంగా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. కురిచేడు మండలం రామాంజనేయ కాలనీలో ఇళ్లు కాలిపోయిన మూడు కుటుంబాలకు కూడా సరుకులను ఇచ్చారు. వర్షాలకు ఇల్లు కారుతున్న 25 కుటుంబాలకు టార్పాలిన్ పట్టాలను ఈ కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు డాక్టర్ బాలాజీ నాయక్, గిరిజన సంఘాల నాయకులు పేరం సత్యం, పొట్లూరి లక్ష్మయ్య, సైదా నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలలో తొలుత గిరిజన విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.





# డాక్టర్ ప్రియాంక మృతిపై వాస్తవాలు దాస్తున్నారు!

## కారుతో గుద్ది చంపిన ఘటనలో పాలకుల అండదండలు.

## వీడియోలు బయటకు రాకుండా మీడియాకు ముడుపులు -నేడు అద్దంకిలో డీఎస్సీ అభ్యర్థుల పక్షాన భారీ బైక్ ర్యాలీ

**అద్దంకి, ఆర్.సి(పెన్ పవర్) ఆగస్టు 09**

రాజమండ్రిలో డాక్టర్. ప్రియాంకను అత్యంత కిరాతకంగా కారుతో గుద్ది చంపిన ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని వైఎస్సార్‌సీపీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్. చింతలపూడి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ దారుణ ఘటనకు సంబంధించి పలు సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని వైద్యులందరూ ఏకమై బాధితురాలి కుటుంబానికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఘటన వెనుక కీలక నేతల హస్తం..**

మద్యం మత్తులో ఉన్న ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు మాల్‌లో సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేసి, పారిపోయే క్రమంలో గేటు వద్ద ఉన్న డాక్టర్. ప్రియాంకను కారుతో తొక్కించి చంపేశారని డాక్టర్ అశోక్ కుమార్ ఆరోపించారు. ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్న యువకులకు రాజమండ్రి మాజీ డిప్యూటీ మేయర్ కుమారుడితో పాటు స్థానిక ఎమ్మెల్యే సహకారం అందించారని విమర్శించారు. కేవలం కారుతో గుద్దిన దృశ్యాలను మాత్రమే చూపిస్తూ, అంతకు ముందు జరిగిన అసలు వాస్తవాలను బయటకు రానివ్వకుండా గోప్యంగా ఉంచుతున్నారని మండిపడ్డారు.

**ఆ దృశ్యాలు దాయడానికి లక్షల్లో చేతులు మారాయి..**

ఆగస్టు 3న జరిగిన ఈ దారుణాన్ని మూడు ప్రధాన మీడియా సంస్థలు అక్కడే ఉన్నప్పటికీ 6వ తేదీ వరకు గోప్యంగా ఉంచారని ఆయన ప్రశ్నించారు. ఓ ప్రముఖ ఛానల్ ప్రతినిధి వీడియో బయటకు రాకుండా





ఉండేందుకు ఏకంగా రూ. 2 లక్షలు తీసుకున్నారని, డబ్బుల పంపకాల్లో తేడా రావడంతోనే ఇప్పుడు ఆ దృశ్యాలు వెలుగులోకి వచ్చాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఘటనను కప్పిపుచ్చేందుకు యత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆడబిడ్డలకు రక్షణ కల్పిస్తామన్న కూటమి ప్రభుత్వం దీనిపై ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. పోలీసుల తీరుపై కూడా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

**విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలి..**

డీఎస్సీ పరీక్షల నిర్వహణలో జరిగిన అక్రమాలకు నిరసనగా పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు అద్దంకిలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తున్నట్లు డాక్టర్ అశోక్ కుమార్ వెల్లడించారు. ఇందులో భాగంగా సోమవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారా లోకేష్ తక్షణమే విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలనే ప్రధాన డిమాండ్‌తో సాగే ఈ నిరసన ర్యాలీలో నిరుద్యోగులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

## తగిన సమయంలో వైద్య సేవలు పొందాలి

## గ్రామీణ ప్రజలకు డా అమర్నాధ్ పిలుపు





**జరుగుమల్లి,ఆగస్టు 9, పెన్ పవర్**

రోగ్య సంరక్షణ భద్రత వైద్యుల సూచనలు పొందుతూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అశ్రద్ధ కూడదని ఒంగోలు అమర్ హాస్పిటల్ వైద్యుడు డా. అమర్ నాథ్ పిలుపు ఇచ్చారు. ఆదివారం జరుగుమల్లి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాల ప్రాంగణం లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో ఆయన పాల్గొన్నారు. ముందుగా స్థానికులు, ఒంగోలు అమర్ హాస్పిటల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సుస్తీ చేసినా అనారోగ్య పరిస్థితి ఉన్నా వెంటనే ఉత్తమ వైద్య సేవలు పొందాలని వైద్యుల సూచనలు సలహాలు వైద్య సహాయం పొందాలని సూచించారు. వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు, వైద్య విధానం అందుబాటులో ఉందని ఎటువంటి అనారోగ్యం ఉన్నా భయపడాల్సిన పని లేదని తక్షణ వైద్య సహాయం పొందడం అనే ఆలోచన కలిగి ఉండాలని డా అమర్ నాథ్ కోరారు.ఈ వైద్య శిబిరం లో సాధారణ వైద్య నిపుణులు,ఎముకలు కీళ్ళ వైద్య నిపుణులు, సాధారణ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు,అమర్ హాస్పిటల్ డా అమర్ నాథ్, డా దివ్య, డా రమేష్ రోగులను పరీక్షించారు. ఈ శిబిరం లో స్థానికులు శంకర్ రెడ్డి,వెంకట నర్సారెడ్డి,బూసిరెడ్డి పాల్గొని పర్యవేక్షించారు.వైద్య శిబిరం లో రమేష్ హాస్పిటల్ వైద్య ఆరోగ్య సిబ్బంది వివిధ పరీక్షల తో పాటు వైద్య సేవలు అందించారు.

# నలుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్



**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 09:**

మండలంలోని అడవిరాజుపాలెం మామిడి తోటలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను గుడ్లూరు పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. ఎస్సై వి.వెంకట్రావు తెలిపిన వివరాల ప్రకారం అడవిరాజుపాలెం మామిడి తోటలో పేకాట ఆడుతున్నట్టు సమాచారం అందడంతో ఎస్సై తన సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ:23,210/- లను, నాలుగు సెల్ ఫోన్లు మరియు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేయడమైనదన్నారు. ఎవరైనా గుడ్లూరు మండలంలో పేకాట, కోడిపందాలు మరియు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎడల ఇన్ఫర్మేషన్ ఇవ్వగలరని, అలా తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడునని ఎస్సై వెంకట్రావు తెలియజేశారు.

# 36వ బూత్‌లో టీడీపీ డోర్ టూ డోర్

**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 9:**

స్థానిక ఆరవ వార్డులో ఉన్న 36వ బూత్ పరిధిలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు డోర్ టూ డోర్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, వార్డు అధ్యక్షుడు సాయిరాం, బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో టీడీపీని బలోపేతం చేసేందుకు ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు కష్టపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# వీరేపల్లిలో ఇంటింటికి 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం





**ఉలవపాడు, పెన్ పవర్, ఆగస్టు 09**

కూటమి ప్రభుత్వం చేపట్టిన రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమం మండలంలోని వీరేపల్లి పంచాయతీ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి రెండేళ్ల అభివృద్ధి కరపత్రాలను ప్రజలకు అందించి, రెండేళ్లలో చేసిన అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి, గృహాల వారి నుండి విలువైన సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఎండ్లూరి నతానియేలు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చేపట్టిన రెండేళ్ల పాలన పూర్తి సందర్భంగా "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడానికి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను కలుసుకుంటున్నామన్నారు. నాయకులు గొల్లపూడి వెంకట సత్య ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగుతోందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన పురోగతి కూటమి ప్రభుత్వం సాధిస్తుందని, గ్రామ స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎండ్లూరి నతానియేలు, గొల్లపూడి సత్య ప్రభాకర్, దోనెంపూడి నరసింహ, ఫీల్డ్ అసిస్టెంట్ గొల్లపూడి శివ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు సాష్టాంగ నమస్కారం పెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 9**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడబలుక్కొని కార్పోరేట్ శక్తులకు సాష్టాంగ నమస్కారం చేస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. ఆయన ఆదివారం సిపిఐ కార్యాలయంలో పాత్రికేయులు సమావేశంలో మాట్లాడారు. దేశ సంపద తాకట్టు పెట్టడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్ర సంపద తాకట్టు పెట్టడంలో కూటమి ప్రభుత్వం రికార్డులు బద్దలు కొడుతున్నాయని ఎద్దేవా చేశారు. ఎన్నో త్యాగాలు ఎందరో బలిదానాలతో సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్తున్నాయని ఆయన అన్నారు. 32 మంది విద్యార్థులు బలిదానంతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వం కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నా,ఆనాడు స్టీల్ ప్లాంట్ రాష్ట్రం నుంచి దాటిపోదు ఫోని వ్వను అని ప్రగల్భాలు పలికిన పవన్ కళ్యాణ్ నోరు మెదపటం లేదని ఆయన ప్రశ్నించారు. రామాయపట్నం పోర్టు సాధన కోసం మొదట నుండి సిపిఐ అనేక పోరాటాలు చేసిన ఫలితంగా ప్రారంభమైన రామాయపట్నం ఓడరేవు నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రైవేట్ శక్తులకు పి పి పి పద్ధతిలో అప్పగించడం చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి తగునా అని ఆయన ప్రశ్నించారు. ల్యాండ్ పూలింగ్ పేరుతో కూటమి ప్రభుత్వం చిన్న సన్నకారు రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు. మాలకొండ అడవుల్లో లభ్యమవుతున్న ఐరన్ ఓర్ జిందాల్ కంపెనీకి ఇవ్వటం దుర్మార్గమని ఆయన అన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్కి సప్లై చేస్తే ప్రభుత్వ రంగ సంస్థ ఎంతో లాభాల్లోకి వెళుతుందని ఆయన అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం జిందాల్ కంపెనీకి చూచన ప్రాయంగా అంగీకరిస్తే నేటి ప్రభుత్వం కనీసం గ్రామసభ తీర్మానం కూడా లేకుండా జిందాల్ కంపెనీకి అప్పగించటం కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనం అని అన్నారు. చంద్రబాబు నాయుడుకి రైతులంటే ఏనాడూ గౌరవం లేదని అన్నారు. పొగాకు రైతులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. ఈనెల 6 నుండి ఆగస్టు 15 వరకు మార్పు కావాలి మార్పు కోరాలి అనే నినాదంతో సిపిఐ దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందని ఈశ్వరయ్య తెలిపారు అందులో భాగంగా దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల్లో 750 జిల్లాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా లక్షలాదిమందితో నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు రాకుండా కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా జరుపుతారని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై నియమించిన కమిషన్ రిపోర్టు వచ్చిందా,బీసీ రిజర్వేషన్ బిల్లు ఎక్కడుందో ఏ స్థాయిలో ఉందో ఆ బిల్లు తేలిన తర్వాతనే ఎన్నికలు జరుగుతాయని చంద్రబాబునాయుడుకి తెలిసిన ప్రజలను ఎందుకు తప్పుదోవ



పట్టిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొన్న నేపథ్యంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూటమి ప్రభుత్వానికి బంగపాటు తప్పదని ఆయన అన్నారు.సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య మాట్లాడుతూ నరేంద్ర మోదీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ను తిప్పి కొట్టడంలో దేశ ప్రజలు పోరాటాలు కొనసాగిస్తున్నారని రైతుల నడ్డి విధించే మూడు నల్ల చట్టాలు చెప్పి కొట్టడంలో ఢిల్లీలో రైతులు చేసిన ఒక పెద్ద ఉద్యమం విజయం సాధించిందని ఎవరికీ తలవంచని నరేంద్ర మోదీ ఆ రైతులకు క్షమాపణ చెప్పారంటే రైతులు చేసిన ఉద్యమం ఏ పాటితో అర్థమవుతుందని ఆయన అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ దేశవ్యాప్తంగా లక్షల మంది ప్రజలతో చలో ఢిల్లీ పేరుతో దేశంలో మార్పు కావాలని నినాదంతో పెద్ద ఉద్యమం చేపట్టడం జరుగుతుందని ఈ ఉద్యమతో బిజెపి ప్రభుత్వం మెడలు పంచటం జరుగుతుందని తద్వారా దేశ ప్రజలకు మేలు కలుగుతుందని ఆయన అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ జరిగే ఉద్యమానికి దేశ నలుమూలల నుండి ప్రజలు విడివిడిగా పాల్గొని నరేంద్ర మోడీ కి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేరుతో బిజెపిని కలుపుకొని నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ బిజెపికి వత్తాసు పలుకుతూ ప్రజల బాగోగులు పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. కేవలం తమ రాజకీయ పదవుల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రులు పనిచేస్తున్నారే తప్ప ప్రజా ప్రయోజనాలకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు రాష్ట్రంలో దేశంలో ఉన్న ప్రభుత్వాలకు బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు, సిపిఐ మార్కాపురం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు సభ్యులు యర్రంశెట్టి ఆనంద మోహన్, కె. మురళి, నీలిశెట్టి నరసయ్య, సిపిఐ నాయకులు ఎం లక్ష్మీనారాయణ, ఉప్పుటూరి మాధవరావు, రామ్మూర్తి, కోటేశ్వరరావు, కే మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వం

## - కాంగ్రెస్ పార్టీ నేత బి.ఆర్. గౌస్



**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 09**

ప్రభుత్వాన్ని ప్రశ్నించడం దేశద్రోహం కాదని, ప్రశ్నించడం, నిరసించడం, న్యాయం కోరడం యువత ప్రజాస్వామ్య హక్కులని అన్నారు. దేశంలోని యువత గొంతుకను అణచివేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ అన్నారు. ఆదివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలు నగరంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల సాయి ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి గౌస్ ముఖ్య అతిథిగా హాజరై యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల సాయి మాట్లాడుతూ, బీజేపీ ముసుగులో ఉన్న ఆర్ఎస్ఎస్ భావజాలానికి ఈ దేశ యువత భయపడదని అన్నారు. యువత సమస్యలపై యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరింత చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ కో-చైర్మన్ వద్దండి మల్లికార్జునరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ మన్నం ప్రసన్నరాజు, డీసీసీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, డీసీసీ ప్రధాన కార్యదర్శులు జాకబ్, షేక్ రౌఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ సుభాన్, రాయపాటి గిద్యోన్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పాలేటి మహేష్, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇమామ్, దర్శి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వైదన పొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈగల పాడు గ్రామంలో వైభవంగా పోలేరమ్మ జాతర

**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 9**

మండలంలోని ఈగల పాడు గ్రామంలో పోలేరమ్మ జాతర ఎంతో వైభవంగా జరిగింది. గ్రామ దేవత అయిన పోలేరమ్మకు ఆదివారం నాడు గ్రామంలోని భక్తులు పూజలు జరిపే తమ మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, తమ పంటలు చక్కగా పండి, గ్రామ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని గ్రామస్తులు కోరుకున్నారు. మూడు రోజులపాటు జరిగిన పోలేరమ్మ తల్లి జాతర లో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ప్రత్యేక పూజలు జరిపారు.



# గిద్దలూరు లో వైకాపాకు కౌన్సిలర్ గుడ్ బై

## టీడీపీలోకి భారీగా చేరికలు -200 కుటుంబాలకు పైగా టీడీపీలో చేరిక

## కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

## కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితులమై టిడిపిలోకి మద్దర్ల







**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 09**

గిద్దలూరు లో వైకాపాకు భారీ షాక్ తగిలింది. స్థానిక సంస్థల ఎన్నికసమయంలో తాజా మాజీ కౌన్సిలరు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవటంతో వైకాపాలో గుబులుమొదలైనట్లే. గత మూడురోజుల మునుపు అర్ధవీడు మండలం, అంతకుముందు గిద్దలూరు లో భారీ చేరికలు జరిగాయి అందరు టిడిపి కూటమి వైపే చూస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వము అభివృద్ధి , సంక్షేమం పరుగులు పెట్టిస్తుండటం, ఇక గిద్దలూరు నియోజకవర్గంలో అశోకుడు కోట్లరూపాయలు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి గిద్దలూరు ను అభివృద్ధి పథం లోనడిపించటం, పేదలకు కార్పొరేట్ వైద్యం కోసం కోట్లరూపాయలు మాంజరు చేయించి ఆదుకుండటం పట్ల టిడిపి వైపు పలువురు నాయకులు చూస్తున్నారు. ఈనేపథ్యంలో ఆదివారం గిద్దలూరు పట్టణంలోని శాదిఖాన ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీకి చెందిన పలువురు నాయకులు, సానుభూతిపరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. నగర పంచాయతీ 9వ వార్డు తజమాజి కౌన్సిలర్ ముద్దర్ల లక్ష్మీదేవి ఆమె భర్త శ్రీనివాసులు , 14వ వార్డు కౌన్సిలర్ నాసరి సుహాని భర్త శ్రీనివాసులు తో పాటు వైసీపీ పార్టీకి చెందిన సానుభూతిపరులు కలిపి సుమారుగా 200 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ సిద్ధాంతాలు, కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో ప్రజలు టీడీపీలో చేరడం పట్ల ఎమ్మెల్యే అశోక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా కుమ్మరి అమం కట్ట సమీపంలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుమ్మరంకట్ట సెంటర్ నుంచి శాదిఖాన ఫంక్షన్ హాల్ వరకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భాజభజంత్రీలు మేళ తాళాలు, విచిత్ర వేశధారణల ఆటలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. టిడిపి లో చేరిన వారినుదేశించి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్టంలో విజన్ లీడర్ చంద్రబాబు సారథ్యంలో రాష్టంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. గత వైకాపా అరాచకాల తో గాడితప్పి, వ్యవస్థలన్ని భ్రష్టుపట్టి ఉండగా వాటిని గాడిలో పెడుతూ అభివృద్ధి , సంక్షేమం పరుగులు పెట్టిస్తున్నారని, అమరావతి, పోలవరం, వెలుగొండ , గూగుల్ డేటసెంటర్లు, అనేక పెట్టుబడులు రాబట్టి భావితరాలకు బాటలు వేస్తున్నారని, గత ఏడూ సంవత్సరాల తరువాత తిరిగి చంద్రబాబే డిఎస్సీ వేసి 16 వేల టీచర్ పోస్టులు వేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.ఎంతో పారదర్శకంగా డిఎస్సి జరిపి టీచర్ పోస్టులు భర్తీ చేస్తే వైఎస్సార్సీపీ నానా యాగీ చేస్తుందన్నారు. ఇక గిద్దలూరు లో రెండు నెలల్లో రాచర్ల గెట్ సెంటర్లో ఫ్లైఓవర్, సగిలేరు రక్షన్గోదానిర్మాణం చేయిస్తామని ఇప్పటికే పలు అభివృద్ధి పనులు జారుగుతున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అందరం కలిసి పనిచేసి తెలుగుదేశం జెండాను రెప రెపలాడిదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి పార్టీల నాయకులు, అభిమానులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఆదిత్య డిగ్రీ కళాశాలలో మహనీయులకు నివాళి కార్యక్రమం

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 09**

ఒంగోలులోని బాలాజీ రావు పేటలోని ఆదిత్య డిగ్రీ కాలేజీలో "జాతీయ సేవా పథకం" (యన్.యస్.ఎస్) కార్యక్రమాలలో భాగంగా సోమవారం సాయంత్రం 4.30 గంటలకు జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 150వ, మాతెలుగు తల్లికి మల్లెపూదండ గేయం రచయిత శంకరంబాడి సుందరాచారి 112వ, తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్లపిళ్ల వెంకట శాస్త్రి 156వ జయంతుల తోపాటు భారతదేశ జాతీయగీతం "జన గణ మన" గేయ రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ 85వ వర్థంతి కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల తెలుగు అధ్యాపకులు డా నూనె అంకమ్మరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిత్య డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కె.సురేష్ , నిర్వాహకులుగా యన్.యస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి.శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ బి.కోటేషులు వ్యవహరిస్తారని, వీరితో పాటు జిల్లాలోని ప్రముఖ సాహితీవేత్తలు, కవులు, రచయితలు ఈకార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## ఇమ్మడి కాశీనాథ్‌కు దొడ్డ రవికుమార్ సన్మానం



**మార్కాపురం పెన్ పవర్ ఆగస్టు 9**

శ్రీ అల్లూరి పోలేరమ్మ దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా నియమితులైన దొడ్డ రవికుమార్ శనివారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా జనసేన పార్టీ నాయకులు ఇమ్మడి కాశీనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దొడ్డ రవికుమార్, ఇమ్మడి కాశీనాథ్‌ను శాలువాతో సత్కరించి, పూలమాల వేసి సన్మానించారు. అనంతరం ఇమ్మడి కాశీనాథ్ రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం రావడం అదృష్టంగా భావించాలన్నారు. రవికుమార్‌కు లభించిన పదవిని సద్వినియోగం చేసుకుంటూ దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు దేవస్థానం అభివృద్ధికి పాలకమండలి సభ్యులతో సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవస్థానం పాలకమండలి సభ్యులు విజయరావు నరసింహారావు, టీడీపీ నాయకులు గఫార్, జనసేన పార్టీ నాయకులు కంభం వెంకటరమణ, బట్టగిరి మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ భద్రత, జాతీయ సమగ్రతకు ఎఫ్ సి ఆర్ ఏ సవరణలు శుభపరిణామం

### విదేశీ నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే మోడీ లక్ష్యం

### బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి




**గిద్దలూరు.పెన్ పవర్ ఆగస్టు 09**

దేశ భద్రత, జాతీయ సమగ్రత, పారదర్శక పరిపాలనకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం విదేశీ విరాళాల నియంత్రణ చట్టం లో సవరణలు చేపట్టడం శు భ పరిణామమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. గిద్దలూరు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ విదేశాల నుంచి వచ్చే నిధులు దేశ అభివృద్ధి, విద్య, వైద్యం, పేదల సంక్షేమం, సేవా కార్యక్రమాలకు వినియోగించబడటం స్వాగతించదగ్గ విషయమన్నారు.. అయితే, ఆ నిధులను దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వినియోగించే ప్రయత్నాలను మాత్రం అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. విదేశీ నిధుల వినియోగంలో మరింత పారదర్శకత తీసుకురావడం, ఆర్థిక లావాదేవీలపై ఖచ్చితమైన పర్యవేక్షణ ఏర్పాటు చేయడం, నిధులు ఏ కార్యక్రమాలకు వినియోగిస్తున్నారనే అంశంపై జవాబుదారీతనాన్ని పెంచడం ఎఫ్ సి ఆర్ ఏ సవరణల ప్రధాన లక్ష్యాల్లో భాగమని ఆయన పేర్కొన్నారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలు, ఉగ్రవాద అనుబంధ కార్యకలాపాలు, సామాజిక విద్వేషాలను రెచ్చగొట్టే చర్యలు, తప్పుడు సమాచార వ్యాప్తి, బలవంతపు మతమార్పిడులు వంటి వాటికి విదేశీ నిధులు దుర్వినియోగం కాకుండా కఠినమైన పర్యవేక్షణ అవసరమన్నారు. చట్టబద్ధంగా, ప్రజా సంక్షేమం కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, విదేశీ నిధుల దుర్వినియోగాన్ని మాత్రమే నిరోధించడమే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు. విదేశీ నిధులను స్వీకరించే సంస్థలు తమ ఆదాయం, వ్యయాల వివరాలను మరింత పారదర్శకంగా నిర్వహించేలా నిబంధనలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకునే వ్యవస్థ మరింత సమర్థవంతంగా ఉండాలని పేర్కొన్నారు. దేశ సార్వభౌమాధికారం, భద్రత, ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నదే మోదీ ప్రభుత్వ విధానమని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. విదేశీ నిధులు దేశాభివృద్ధికి ఉపయోగపడేలా ప్రోత్సహిస్తూ, వాటి దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయడం ద్వారా బాధ్యత, పారదర్శకత, జవాబుదారీతనం మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. విదేశీ నిధులు దేశ ప్రయోజనాలకు ఉపయోగపడాలి.. దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉపయోగిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని కేంద్రం స్పష్టం చేసిన విషయాన్ని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి ఉటంకించారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ శంకర్, దీూా 1- ఆకుల నగేష్, బీజేపీ నాయకులు అప్పిశెట్టి ఉదయశంకర్ ముప్పూరి శ్రీనివాసులు, ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సూర్యోపాసనతో బహుళ ప్రయోజనాలు

### - చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద



**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 09**

సూర్యుని ఆరాధన వల్ల చక్కటి ఆరోగ్యంతో పాటు చక్కటి జ్ఞానప్రాప్తి కూడా కలుగుతుందని చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద పేర్కొన్నారు. ఆదివారం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గో క్షేత్ర భవన్ లో ఏర్పాటైన శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులలో చిన్మయ మిషన్ ప్రబోధకులు స్వామి సత్యాత్మానంద పాల్గొని విద్యార్థులకు సూర్యోపాసనతో పాటు గాయత్రి ఉపాసన వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. పురాణ గ్రంథాలతో పాటు వేదాలు వంటి వాటిలో సూర్యోపాసన గురించిన ప్రస్తావన కనిపిస్తుందని మంత్ర శక్తితో కూడిన సూర్యారాధన గాయత్రి వంటి మహిమాన్విత మంత్రాల వల్ల ఆయా దేవతల అనుగ్రహం తప్పక కలుగుతుందని ఆయన వివరించారు. తల్లిదండ్రులను పెద్దలను ఉపాధ్యాయులను గౌరవించవలసిన బాధ్యత విద్యార్థులపై ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులలో కథా సాహిత్యం పట్ల ఉన్న ఆసక్తిని స్వామి సత్యాత్మానంద గ్రహించి ఏడు చేపల కథతో పాటు మరికొన్ని కథలను విద్యార్థులే స్వయంగా చెప్పేలా ప్రోత్సహించారు. ఆయా కథల వెనుక ఉండే అంతరార్థాన్ని ఆయన విద్యార్థుల మనసులకు హత్తుకునేలా వివరించారు. శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఉదయం 9.30 నుండి 11 గంటల వరకు జరిగే శ్రీగిరి చిన్మయ బాల విహార్ శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నారాయణస్వామిని దర్శించుకున్న భక్తులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 9**

జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ను భక్తులు అధిక సంఖ్యలో సందర్శించి నారాయణ స్వామికి ప్రీతికరమైన రోజు ఆదివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని విశేష పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణమంతా "ఓం నమో నారాయణాయ నామస్మరణలతో మార్మోగింది ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో వేద పండితులు మంకాల శివప్రసాద్ శర్మ వేదమంత్రాల నడుమ సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా స్వామివారికి పవిత్ర అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గోపూజ, అర్చనలు, మహా నైవేద్య కార్యక్రమాలు మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి సమర్పించిన మహా నైవేద్యాన్ని ప్రసాదంగా భక్తులకు పంపిణీ చేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలలో దేవస్థాన మాజీ కమిటీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## తెట్టు అంకమ్మతల్లి తిరునాళ్ళలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 09**

మండలంలోని తెట్టు గ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా ఆదివారం పొంగళ్ళు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అంకమ్మతల్లిని దర్శించుకొని, భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. అనంతరం కొంత సమయం తిరునాళ్ళ వద్ద కూర్చొని, పెద్దలతో, గ్రామ ప్రజలతో ముచ్చటించారు. అక్కడి చిన్నారులు, మహిళలు ఎమ్మెల్యే తో ఫొటో కొరకు అడుగగా, ఎమ్మెల్యే వారి కోరికమేరకు ఫొటో దిగినారు. తొలుత ఎమ్మెల్యేకు అక్కడి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, స్థానిక నాయకులు యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, తలకాయల శేషయ్య, షేక్ పెదబాబు, తాటిపర్తి సునీల్, యనమల బాలకృష్ణ, మద్దసాని శ్రీను, ఖాదర్ బాషా, వెంకటేశ్వర్లు, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో గిరిజన అభివృద్ధి కూడా ఒక భాగం...



**పులల చెరువు పెన్ పవర్ ఆగస్టు 9**

దేశాభివృద్ధిలో గిరిజనుల అభివృద్ధి కూడా ఒక ముఖ్య భాగమని మండల టిడిపి మాజీ కన్వీనర్ పయ్యావుల ప్రసాదరావు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని టిడిపి ఆధ్వర్యంలో మండలంలోని గారపెంట గిరిజన చెంచుగూడెంలో ఆదివాసి దినోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా గూడెంలోని ఆశ్రమ పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంచి పెన్నులను బహుకరించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ గిరిజనులు ప్రకృతి కోసం, వన సంరక్షణ కోసం, సంస్కృతీ సాంప్రదాయాల కోసం పాటుపడుతున్నారని ఆయన కొనియాడారు. సకలకోటి జీవరాశులకు అడవులు ఒక ప్రధాన జీవనాధారం, మరియు ప్రాణవాయువును అందించే వనరులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కన్వీనర్ మేడికొండ లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఇదెమ్మ, యర్రగొండపాలెం ఏఎంసి మాజీ డైరెక్టర్ ఉప్పల హనుమంతరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు బలిగొడుగు కృష్ణమూర్తి, పులలచెరువు నీటి సంఘం మాజీ అధ్యక్షులు తిప్పనబోయిన వెంకటేశ్వర్లు, మేడికొండ లక్ష్మణ, చిరదల రవి, కాయకోకుల యల్లయ్య, చిరదల రమేష్, కుడుముల లాలయ్య, లక్ష్మయ్య, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## నేడే శిద్దా పుట్టినరోజు వేడుకలు

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఆగస్టు 09**

మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు పుట్టినరోజు వేడుకలు ఒంగోలు, చీమకుర్తి లోని శ్రీ హరిహర క్షేత్రంలో అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా శిద్దా రాఘవ రావు అభిమానులు ఒక ప్రకటన లో తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు లాయర్ పేట లోని వారి నివాసంలో కేక్ కటింగ్ వేడుకలు అనంతరం ఉదయం 11 నుండి చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ వేడుకలతో పాటు పలు సామజిక సేవా కార్యక్రమాలలో శిద్దా స్వయంగా పాల్గొంటారని ప్రకాశం జిల్లా శిద్దా అభిమానులు తెలియ చేశారు.



# నేడు గిద్దలూరులో గిద్దలూరు నియోజకవర్గం స్థాయిలో జరిగే వైఎస్ఆర్సిపి ర్యాలీ ని జయప్రదం చేయాలి

## కొమరోలు మండలంలోని వైసీపీ,నేతలు, కార్యకర్తలు, అభిమానులు,విద్యార్థులు, నిరుద్యోగులు ర్యాలీలో పాల్గొనాలి

**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 9**

డీఎస్సీ లో జరిగిన అవినీతి అక్రమాలను నిరసిస్తూ ఈనెల 10వ తేదీన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గిద్దలూరు లో జరిగే గిద్దలూరు నియోజకవర్గ స్థాయి ర్యాలీలో కొమరోలు మండలంలోని వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కొమరోలు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ మేయర్ రవికుమార్ జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంకయ్య చౌదరి కోరారు. 2025 డీఎస్సీలో జరిగిన అవినీతి అక్రమాలపై సిబీఐతో సమగ్ర విచారణ చేయించాలని, డీఎస్సీ లో జరిగిన అవినీతి అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని, నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు నెలకు 3000 రూపాయలు చొప్పున గత రెండు సంవత్సరాల బకాయిలతో సహా నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని, విద్యా దీవెన, వసతి దీవెన బిల్లులు వెంటనే చెల్లించాలని, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు గిద్దలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన ఉదయం 9 గంటల నుండి







గిద్దలూరులో నియోజకవర్గస్థాయి నిరసన ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారని వారు తెలిపారు. ర్యాలీ నెల 10వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు గిద్దలూరు లోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి ప్రారంభమై రాచర్ల గేటు వద్ద గల వైయస్సార్ విగ్రహం వరకు సాగుతుందని వారు తెలిపారు కావున కొమరోలు మండలంలోని వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలు అభిమానులు నిరుద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో ర్యాలీలో పాల్గొని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# నేడు కొమరోలు మండలంలోని 23 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

**తాటిచెర్ల మోటు సబ్స్టేషన్ పరిధిలోని 11 గ్రామాలకు, నల్లగుంట్ల సబ్ స్టేషన్ పరిధిలోని 11 గ్రామాలకు,కసినేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని హనుమంతరాయుని పల్లి గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపివేత.**



**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 9**

కొమరోలు మండలంలోని 23 గ్రామాలకు ఈ నెల 10వ తేదీ సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సబ్ స్టేషన్ లో మెయిన్టెనెన్స్ మరియు ఎల్ ఏ ఎస్ ఎరక్షన్ కారణంగా కొమరోలు మండలంలోని తాటిచెర్ల మోటు సబ్ స్టేషన్ పరిధిలోని నాగిరెడ్డిపల్లి, దద్దవాడ,గుంద్రెడ్డిపల్లి, వెంకటం పల్లి నారాయణ పల్లి,అలసందలపల్లి, తాటిచెర్ల,హసనాపురం, ముత్తరాజుపల్లి,పొట్టి పల్లి, కంకరవానిపల్లి, గోవిందపల్లి గ్రామాలకు ఈనెల 10వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా ఆయన తెలిపారు. అలాగే నల్లగుంట్ల సబ్ స్టేషన్ పరిధిలోని నల్లగుంట్ల, బొంతపల్లి, అయ్యవారిపల్లి,కత్తుల వానిపల్లి,,విజయకుమార్ రెడ్డి కాలనీ, ఎడమకల్లు, బాలిరెడ్డిపల్లి,బసువు పల్లి, నరసింహుని పల్లి, లింగారెడ్డిపల్లి,కిష్టం పల్లి గ్రామాలకు ఈనెల 10వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయవలసి వస్తుందని ఆయన తెలిపారు. అలాగే కసినే పల్లె విద్యుత్ సబ్టేషన్ పరిధిలోని హనుమంత రాయుని పల్లె గ్రామానికి 10వ తేదీ ఉదయం సోమవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లుగా ఆయన చెప్పారు. కావున సదరు 23 గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ప్రత్యమ్నాయ ఏర్పాటు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని ఏఈ శ్రీనివాసులు కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి: బీజేపీ

## విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పార్టీ నాయకుల పిలుపు



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 9**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడంతో పాటు ప్రతి బూత్‌లో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయాలని సూచించారు. గిద్దలూరు లో ఆదివారం నిర్వహించిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో జాతీయ పొగాకు బోర్డు చైర్మన్, రాష్ట్ర మీడియా ప్యానలిస్టు చీడిపోతు యశ్వంత్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొద్దు నాగలక్ష్మి, మార్కాపురం జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారావు, జిల్లా ఇన్‌చార్జి కొక్కెర శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనే విధంగా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలన్నారు ప్రతి మండల అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకుడు, కార్యకర్త తమ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, ప్రజలతో నిరంతరం మమేకం కావడం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీకి బలమైన పునాది ఏర్పడితేనే రాబోయే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించగలమని నాయకులు పేర్కొన్నారు. ప్రతి బూత్‌కు బాధ్యత వహించే కార్యకర్తలను గుర్తించి, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకుని సమష్టిగా పనిచేయాలన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతూ, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడానికి కార్యాచరణ రూపొందించుకోవాలని నాయకులు సూచించారు. ఎన్నికల సమయానికి ప్రతి బూత్‌లో పార్టీకి పటిష్టమైన వ్యవస్థ ఉండేలా ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ జె.వి. నారాయణ, బిఎల్ఓ 1 ఆకుల నగేష్, గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మేంద్ర ప్రసాద్, పిడతల రమేష్ రెడ్డితో పాటు బాదుల్లా, కొప్పరపు నర్సింలు, నెమలిగుండ్ల రంగస్వామి తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# నేడు సంతమాగులూరులో బాదం మాధవరెడ్డి 48వ జన్మదిన వేడుకలు

**సంతమాగులూరు, పెన్ పవర్, ఆగస్టు 9**



సంతమాగులూరులో నేడు జన్మదిన సందడి నెలకొననుంది. మౌమిత ఫౌండేషన్ అధినేత, నిర్మాణరంగ ప్రముఖ వ్యాపారవేత్త బాదం మాధవరెడ్డి 48వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అభిమానులు, బంధువులు, స్నేహితులు భారీగా ఏర్పాట్లు చేశారు. వ్యాపారరంగంలో రాణిస్తూ, రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేసుకున్న మాధవరెడ్డి జన్మదిన వేడుకలను సంతమాగులూరుతో పాటు పరిసర గ్రామాలు, దర్శి, బెంగళూరు తదితర ప్రాంతాల్లోనూ ఘనంగా నిర్వహించేందుకు అభిమానులు సిద్ధమయ్యారు. మండలంలో పార్టీలకతీతంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు వేడుకల్లో పాల్గొని మాధవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయనున్నారు. సంతమాగులూరులోని మాధవరెడ్డి స్వగృహం వద్ద ఆదివారం అర్ధరాత్రి నుంచే వేడుకలు ప్రారంభం కానుండగా, సోమవారం రోజంతా అభిమానుల సందడి కొనసాగనుంది.

# విజృంభించిన మోటారు వైర్ల చోరీ దొంగలు

## చిమిడితపాడులో 4 మోటారు వైర్లు చోరీ



**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 09:**

గతంలో పలుమార్లు మండలంలో పలుచోట్ల పొలాల్లో మోటారు వైర్ల చోరీలు ముమ్మరంగా జరిగాయి. ఈ మధ్య కొంత ప్రశాంతంగా ఉన్న మోటారు వైరు దొంగలు మరలా విజృంభించి, శనివారం అర్ధరాత్రి చిమిడితపాడు గ్రామ పొలాల్లో నాలుగు మోటార్ల వద్ద కరెంటు వైర్లను దొంగిలించి, మరలా రైతులకు కంటి మీద కునుకులేకుండా చేశారు. వివరాలలోకి వెళితే గుడ్లూరు మండలం చెమిడితపాడు గ్రామంలోని పంట పొలాలలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బోరు మోటార్లు దగ్గర కరెంటు వైర్లను కత్తిరించుకొని తీసుకొని వెళ్లారని రైతులు వాపోయారు. సుమారు నాలుగు బోరు మోటార్లు దగ్గర వైర్లను దొంగలించడం జరిగిందన్నారు. చిత్తూరు ఆంజనేయులు, పవన్, వర్ధినేని అవినాష్ తదితరులకు చెందిన బోర్ల దగ్గర కరెంటు వైర్లను దొంగలించారన్నారు. మోటారు వైరు చోరీలు మరలా జరుగుతుండటంతో వైరు కోల్పోయిన రైతులతో పాటు, సమీప గ్రామాల రైతులు కూడా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పొలాల్లో మోటార్ల వద్ద ఉన్న కరెంటు వైర్లు చోరీ చేస్తున్న వారిని గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రైతులు, గ్రామస్తులు పోలీసులను కోరుతున్నారు.

# ఇథనాల్ కలయికపై కాంగ్రెస్ ప్రచారం అవాస్తవం

*బీజేపీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారావు.*

*రైతుల సంక్షేమం కోసమే ఇథనాల్ వినియోగం*

*వాహనాలకు నష్టం జరుగుతుందన్న ప్రచారాన్ని ఖండించిన బీజేపీ*

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 9**

పెట్రోల్‌లో ఇథనాల్ కలపడం వల్ల దేశంలోని వాహనాలు పూర్తిగా దెబ్బతింటాయని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారం వాస్తవం కాదని బీజేపీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారావు పేర్కొన్నారు. ఇథనాల్ మిశ్రమ ఇంధనంపై ప్రజల్లో అనవసరమైన అపోహలు, భయాందోళనలు కలిగించేలా ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ మిశ్రమ ఇంధన విధానాన్ని అమలు చేయడం వెనుక రైతుల ప్రయోజనాలు, వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు మార్కెట్ కల్పించడం, రైతుల ఆదాయాన్ని పెంచడం వంటి పలు లక్ష్యాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా చెరకు, మొక్కజొన్న వంటి పంటల నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్‌కు డిమాండ్ పెరగడం ద్వారా రైతులకు తమ వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని వివరించారు. ఇథనాల్‌ను పెట్రోల్‌లో నిర్ణీత ప్రమాణాల ప్రకారం కలుపుతున్నారని, దీనివల్ల అన్ని రకాల వాహనాలు పూర్తిగా దెబ్బతింటాయన్న వాదనకు ఆధారం లేదని ఆయన స్పష్టం చేశారు. వాహన తయారీ సంస్థలు నిర్దేశించిన ఇంధన ప్రమాణాలు, వాహనం తయారైన సంవత్సరం, ఇంజిన్ సాంకేతికత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఇంధనాన్ని ఉపయోగించాల్సి ఉంటుందని తెలిపారు. ఇథనాల్ వినియోగం ద్వారా దేశం దిగుమతి చేసుకునే ముడి చమురుపై ఆధారపడటాన్ని కొంతవరకు తగ్గించడంతో పాటు, విదేశీ



మారకద్రవ్యాన్ని ఆదా చేసే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో దేశీయంగా ఉత్పత్తి అయ్యే ఇథనాల్‌కు మార్కెట్ పెరగడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం సరికాదని ఆయన అన్నారు. ప్రజలు వాస్తవాలను తెలుసుకుని, ఆధారాలు లేని ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఏ1 ఆకుల నగేష్, బి ఎల్ ఎ 2 ముప్పూరు శ్రీనివాసులు, గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ శివపురం రవికుమార్, అసెంబ్లీ కన్వీనర్ గుమ్మ రాముడు, పాండు, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# వైసిపికి భారీ షాక్ టిడిపిలో 10 కుటుంబాలు చేరిక





**సంతమాగులూరు, పెన్ పవర్ ఆగస్టు 09**

సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ముఖ్యఅతిథిగా బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఆలూరు శ్రీనివాసరావు, ఏల్చూరు గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు దుద్యాల గాలయ్య సమక్షంలో గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆదివారం పార్టీని వీడారు. ఏల్చూరు మాలపల్లెకు చెందిన దాదాపు 10 కుటుంబాల వైసీపీని వీడి అధికార టిడిపి పార్టీలోకి చేరారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో పాటు నాయకులు గాలయ్య సహకారంతో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి పార్టీలోకి చేరామని చెప్పారు.పార్టీలో చేరిన వారికి బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు ఆలూరు శ్రీనివాసరావు టిడిపి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**ఇంటింటికీ సంక్షేమ పథకాల ప్రచారం**

ఈ చేరికల అనంతరం ఏల్చూరు గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి విస్తృతంగా 'డోర్ టు డోర్' ఇంటింటికీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మాలపల్లిలోని ప్రతి ఇంటికీ తిరుగుతూ, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, సూపర్ సిక్స్ హామీల అమలును ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, రాబోయే రోజుల్లో గ్రామాభివృద్ధికి టిడిపి కట్టుబడి ఉంటుందని నాయకులు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిద్దలూరు దేవానగరంలో రెండు ఇళ్లలో నెమలి మాంసం స్వాధీనం!

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 09**

గిద్దలూరు మండలం దేవనగరం, గడికోట ప్రాంతంలో ఆదివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఓ అడవి జంతువు మరణించినట్లు సమాచారం అందడంతో అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. పరిశీలనలో చిన్న జంతువులు, పక్షులను పట్టుకునేందుకు ఏర్పాటు చేసిన పలు ఉచ్చులు (స్నేర్స్) అధికారులకు కనిపించాయి. తదుపరి విచారణలో ఓ నెమలిని చంపినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి రెండు ఇళ్లలో నెమలి మాంసం లభ్యమైనట్లు అధికారులు తెలిపారు. లభించిన ఆధారాల ఆధారంగా సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపడుతున్నామని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై తదుపరి విచారణ కొనసాగుతోందని, మరిన్ని వివరాలను వెల్లడిస్తామని అటవీ అధికారులు తెలిపారు.

# వైసీపీ అసత్య ప్రచారాలు తిప్పికొట్టాలి

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 9**

తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు స్థాయి సమావేశం బీద రవిచంద్ర అధ్యక్షతన నెల్లూరులోని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ,




పార్లమెంట్ కోఆర్డినేటర్ గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు , ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు , కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , కాకర్ల సురేష్ , దగుమాటి కృష్ణారెడ్డి , కురుగొండ్ల రామకృష్ణ , పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ రెండేళ్లలో పార్లమెంట్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పెండింగ్ పనుల గురించి చర్చించారు. అలాగే డోర్ టు డోర్ ప్రచారం, పార్టీ పరంగా జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న విమర్శలను నేతలందరూ తిప్పికొట్టాలని, ముఖ్యంగా డీఎస్సీ విషయంలో వాస్తవాలను ప్రజలకు వివరించాలని నేతలు నిర్ణయించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చలు జరిపారు.

# ఐరన్ ఓర్ పై వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తాం

## ఖనిజ సంపదలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలి

## ఐరన్ ఓర్ ప్రదేశాన్ని పర్యటించిన సిపిఐ బృందం -గుజ్జుల ఈశ్వరయ్య






**వలేటివారిపాలెం,పెన్ పవర్ ఆగస్టు 9**

దేశంలోని ఖనిజ సంపదలను ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచుకొని ప్రజలకు మేలు కలిగేలా చూడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వలేటివారిపాలెం మండల పరిధిలోని పోలినేని చెరువు అయ్యవారిపల్లి చుండి పరిసర ప్రాంతాలలోని ఐరన్ ఓర్ ఖనిజ సంపదను సిపిఐ బృందంతో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఉన్న ఖనిజ సంపదను జిందాల్ వంటి ప్రవేటు కంపెనీ లకు అప్ప చెప్పటం సిపిఐ గా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. కనీసం గ్రామసభలను కూడా పెట్టకుండా ఖనిజ సంపదను జిందాల్ లాంటి ప్రైవేటు కంపెనీలకు ధారాధత్వం చేశారంటే దాని వెనక మర్మమేమిటో అందరికీ అర్థమవుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే పోలినేని చెరువు, చుండి అయ్యవారిపల్లి పరిసర ప్రాంతాలలో ఉన్న ఐరన్ ఓర్ ఏ గ్రేడ్, బి గ్రేడ్, సి గ్రేడ్ అనేది తెలుసుకునేందుకు పనులు కొనసాగించారని ఆయన అన్నారు. వెంటనే ఐరన్ ఓర్ ను విశాఖ ఉక్కు కర్మాగారానికి అప్పచెప్పి రాష్ట్ర ప్రజలకు మేలు కలిగేలా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో దీనిపై కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమ బాట పడతామని ఆయన హెచ్చరించారు. ఏదైనా గ్రామంలో ప్రభుత్వ పరంగా ఒక పని చేయాలంటే గ్రామ ప్రజల అభిప్రాయం ముఖ్యమని అది కూడా చేయకుండా ఏకపక్ష నిర్ణయంతో గత వైసిపి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తే తర్వాత వచ్చిన కూటమి ప్రభుత్వం సైతం వాటాలు వేసుకుంటూ జరిగిన తప్పును సరిదిద్దకుండా కళ్ళు మూసుకుని ముందుకు పోవడం సరైనది కాదని ఆయన మండిపడ్డారు. అటవీ భూములు ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములు అన్ని కలగలిసి ఉన్న ప్రాంతాల్లో ఎవరి అనుమతులు లేకుండా మనము చేపట్టటం సరైనది కాదని మేము వెంటనే పర్యావరణ శాఖ అధికారులకు మైనింగ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఐరన్ ఓర్ వంటి ఇనుప కణజాన్ని ప్రైవేటు పరం చేయటం ప్రజల ధనాన్ని దోచుకోవడమేనని ఆయన అన్నారు. దేశ సంపదను ప్రభుత్వ ఆధీనంలో పెట్టుకొని ప్రజల సంక్షేమానికి వినియోగించాలి తప్ప ప్రైవేటు పరం చేయటం దుర్మార్గమైన చర్యని ఆయన అన్నారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని విశాఖ ఉక్కు కర్మాగారానికి ఈ ఇనుప ఖనిజ సంపదను అప్పజెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, సిపిఐ నాయకులు వై ఆనందమోహన్, కే మురళి, కే రామమూర్తి, కె మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓగూరు గ్రామంలో డోర్ టూ డోర్ కార్యక్రమం



**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 9**

గడిచిన రెండు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆలోచనతో కందుకూరు నియోజకవర్గంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ ఓగూరు, ఆది ఆంధ్ర కాలనీ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాయపాటి సుభాషిని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. 24 నెలల్లో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ అలాగే కందుకూరు నియోజకవర్గంలో శాసనసభ్యులు చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందిస్తూ ప్రచారం చేసారు. అలాగే గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకుంటూ వారికి కావాల్సిన అవసరాలను ఎమ్మెల్యే ద్వారా పరిష్కారం చూపుతామని తెలియజేస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయపాటి శ్రీనివాసరావు, పోలిపోగు వాసుదేవ్, పోలిపోగు వెంకటరావు, గద్దె అశోక్, రాయపాటి పుల్లయ్య, కోట మధు బాబు, పోలుపోగు బాలయ్య, పోలిపోగు ప్రసాద్, పాలేటి మరిదాసు, గర్నెపూడి దుర్గాభవాని, పోలుపోగు చంద్రకళ, మొండితోక మరియమ్మ, గద్దె చిన్నమ్మాయి, గద్దె ప్రభుదేవా, పోలుపోగు చిన్న మాల్యాద్రి, మంద కొండలరావు, తాటిపర్తి లక్ష్మణ్, గర్నెపూడి గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆదివారం జ్ఞాన ద్వారం




**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 09**

జిల్లా కేంద్ర గ్రంధాలయం ఒంగోలులో ఆదివారంచదవటం మాకిష్టం కార్యక్రమం లో భాగంగా ప్రతి ఆదివారం లైబ్రరీ కి రండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పిల్లలతో పుస్తక పఠనం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్యాకల్టీగా విచ్చేసిన మరో గ్రంథాలయ ఉద్యమ కర్త మంచికంటి వెంకటేష్ పిల్లలతో నీతి కథలు, పంచతంత్ర కథలు, దేశ నాయకుల చరిత్రలకు సంబంధించిన కథలు చదివించటం, పిల్లలతో సొంతంగా కథలు చెప్పించారు. తదుపరి కవి, వ్యక్తిత్వ వికాస నిపుణులు, ఉపాధ్యాయులు జాలాది మోహన్, పిల్లలతో డ్రాయింగ్, చేతితో చేసే వస్తువులు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె. సంపూర్ణమ్మ, యం. శ్రీనివాసులు, డి. సందీప్ యస్.అనిల్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నారకొండ నారాయణస్వామి ఆరాధన





**సి.ఎస్.పురం, పెన్ పవర్ ఆగస్టు 9**

మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి పంచాయతీ పరిధిలోని నారకొండ నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం ఆరాధన మహోత్సవ వేడుకలను ఆలయ నిర్వాహకులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాది కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో నారకొండకు తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం రాత్రి పౌరాణిక నాటకం, ఆదివారం కోలాటం, భజన కార్యక్రమాలతో భక్తులను ఆకట్టుకున్నాయి అనంతరం భక్తులకు జిలకర నారాయణమూర్తి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలలో పూజారి రోశయ్య, స్వామి సేవకులు పాశం సుబ్బమ్మ, పులి రామిరెడ్డి, నారాయణస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ పాములపాటి మాధవ ప్రసాద్, అన్నదాత జిలకర నారాయణమూర్తి, రేనాటి వెంకటేశ్వర్లు, పాలిశెట్టి సత్యం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని కుటుంబానికి అప్పగించిన పోలీసులు

**మార్కాపురం పెన్ పవర్, ఆగస్టు 9**



మార్కాపురం టౌన్లో తప్పి పోయిన మూగ, చెవిటి బాలుడిని పోలీసులు వెతికి తల్లిదండ్రులకు అప్పగించారు. పట్టణంలోని కరెంట్ ఆఫీసు వెనుక, మదీనా మసీదు ఏరియాకు చెందిన పటాన్ ఆసిఫ్ (11) తండ్రి అబ్దుల్లా ఇంటి నుంచి కనిపించకుండా పోయాడు. బాలుడు మతిస్థిమితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే గాలించి బాలుడిని గుర్తించారు. బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. తమ బిడ్డను తిరిగి తెచ్చినందుకు పోలీసులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## సామాజిక సేవల్లో లయన్స్ క్లబ్ అభినందనీయం - మాజీ మంత్రి శిద్దా

### - శిద్దా రాఘవ రావు ముందస్తు పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన లయన్స్ క్లబ్ నూతన క్యాబినెట్







**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు ఆగస్టు 09**

సమాజ సేవలో లయన్స్ క్లబ్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కలగాలని ఆకాంక్షిస్తూ.. లయన్స్ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తన వంతు తోడ్పాటు తప్పకుండ ఉంటుందని మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు తెలిపారు. స్థానిక బచ్చల బాలయ్య కల్యాణ మండపంలో ఆదివారం లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా స్థాయి క్యాబినెట్ ఇంస్టాలేషన్ వేడుకలలో నూతన డిస్ట్రిక్ట్ గవర్నర్ గా లయన్.ఆర్. లక్ష్మి నారాయణ ప్రమాణ స్వీకార భాద్యతలు చేపడుతున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి డా.శిద్దా రాఘవ రావు గారు,శ్రీ శిద్దా సుధీర్ కుమార్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా రాఘవ రావు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో లయన్స్ క్లబ్ సేవలు అన్ని వర్గాల ప్రశంసలు అందుకున్నాయని అన్నారు. మానవ సేవే మాధవ సేవ అని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రకాశం జిల్లా లయన్స్ క్యాబినెట్ సభ్యులు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ఈ సందర్బంగా నూతన క్యాబినెట్ సభ్యులకు డిస్ట్రిక్ట్ గవర్నర్ రావిపూడి లక్ష్మి నారాయణ ను శిద్దా రాఘవ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ పర్వతనేని సుభాష్ బాబు, లయన్స్ క్లబ్ ప్రకాశం జిల్లా,లయన్స్ క్లబ్ అఫ్ చీమకుర్తి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ సభ్యులు ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు ముందస్తు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి భారీ కేక్ కటింగ్ వేడుకలు నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన క్యాబినెట్ సభ్యులు శిద్దా రాఘవ రావు, శిద్దా సుధీర్ కుమార్ లను ఘనంగా సత్కరించి మెమెంటో లు అందచేశారు.

## గుంతలమయంగా కొత్తపల్లి నుండి రామాపురం జంక్షన్ రహదారి

### అధ్వాన రహదారితో వాహనదారుల అవస్థలు

**సి.ఎస్.పురం, పెన్ పవర్ ఆగస్టు 9**



మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి నుంచి నారకొండ మీదుగా సి.ఎస్.పురం, కనిగిరి వెళ్లే ఆర్అండ్ బీ ప్రధాన రహదారికి కలిసే రహదారి అధ్వానంగా మారింది. రోడ్డుపై తారు పూర్తిగా లేచిపోవడంతో రాళ్లు బయటకు వచ్చి పలుచోట్ల గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెడ్డిగారిపల్లి, కొత్తపల్లి, రామాపురం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం ఈ రహదారిపై ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి దెబ్బతినడంతో వాహనదారులు గుంతలను తప్పించుకుంటూ ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన నారకొండ నారాయణస్వామి దేవస్థానం ఉండటంతో ప్రతి ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. అయితే రహదారి గుంతలమయంగా మారడంతో భక్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి సరిగా లేకపోవడంతో పలుమార్లు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిని పరిశీలించి తారు పనులు చేపట్టి గుంతలను పూడ్చాలని ప్రజలు, వాహనదారులు, భక్తులు కోరుతున్నారు.

## మూలకు చేరిన కియోస్క్ యంత్రాలు




**పీసీ పల్లి, పెన్ పవర్ ఆగస్టు 9**

రైతులకు నాణ్యమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో గత వైకాపా పాలనలో రైతు భరోసా కేంద్రాల్లో (ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలు) ఏర్పాటు చేసింది. రైతులకు ఎరువులు, విత్తనాలు, వివరాల సేకరణ కోసం కియోస్క్ యంత్రాలు ఏర్పాటు చేసినా ప్రస్తుతం అవి మూలకు చేరాయి. సాగు విస్తీర్ణం, ఆయా ప్రాంతాల్లో ఈ కేంద్రాలు అవసరం ఉన్నాయా లేదా అని సర్వే చేయకుండానే ప్రతి సచివాలయానికి ఒక ఆరేబీకేను, సొంత భావనాన్ని సైతం నిర్మించారు. వాటిని అందుబాటులోకి తీసుకువచ్చే వరకు తాత్కాలికంగా అద్దె భవనాల్లో, కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ భవనాల్లో నిర్వహించారు. ఈ కేంద్రాల ద్వారా రైతులకు పెద్ద ప్రయోజనం లేకున్నా ప్రజాధనం దుబారా చేస్తూ ఫర్నీచర్, కియోస్క్ యంత్రాలను పంపిణీ చేసింది. మండలం లో ఎక్కువ శాతం అన్ని కేంద్రా ల్లోనూ యంత్రాలు నిరుపయోగంగా దర్శన మిస్తున్నాయి. కొన్ని కేంద్రాల్లో వాటిని ప్రారంభించకుండానే మూలన పడేశారు. అదికారులు, సిబ్బందితో సంబంధంలేకుండా రైతులే ఆర్బికే లకు వచ్చి స్వయంగా తమకు అవసరమైన ఏరువులు, పురుగు మందులు, విత్తనాలు అవసరమైన పరిమాణంలో కియోస్క్ యంత్రాల ద్వారా నమోదు చేసుకోవచ్చు. నేరుగా రైతు ఇంటికే వాటిని సరఫరా చేస్తారు. మార్కెట్లో పంటల ధరలు, వాతావరణ మార్పులు తదితర వివరాలు ఆర్బీకే పరిదిలో ఉన్న రైతులు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కియోస్క్ యంత్రాలపై రైతులకు అవగాహన కల్పించలేకపోవడం తో రైతులు తమకు అవసరమైన ఎరువులు, విత్త నాలు ఎలా నమోదు చేయాలో తెలియక పట్టించుకో లేదు. ఆర్బి కేలకు కియోస్క్ యంత్రాలు సరఫరా చేసినా నేటికీ చాలా కేంద్రాల్లో ప్రారంభించలేదు. ఒక్కో యంత్రానికి సుమారు రూ. 67 వేలు ఖర్చు చేశారు. ప్రస్తుతం ల్యాప్ టాప్, మొబైల్ కి లేటెస్ట్ అప్ డేట్స్ తో యాప్ లో వచ్చాయని, దాంతో యంత్రాన్ని వాడడం లేదని అర్ బి కే సిబ్బంది చెబుతున్నారు. వీటికి బదులు కంప్యూటర్లు పంపిణీ చేసినా ఉప యోగ పడేవని రైతులు సిబ్బంది ఆరోపిస్తున్నారు. **ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం...:** మండలంలో రైతు సేవ కేంద్రాల్లో గతంలో ఏర్పాటు చేసిన కియోస్కో యంత్రాలు కొన్ని పనిచేయడం లేదు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. కియోస్క్ లో ఉన్న యాప్ లు ఆర్ఎస్ కే బాధ్యుల చరవాణిలో అందుబాటులోకి వచ్చాయి. క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వ్యవసాయ శాఖాధికారి ఎన్ రంగా కృష్ణ తెలిపారు .

## ఆర్యవైశ్య కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్ష పదవి ప్రతిష్ఠాత్మకం

### హోరాహోరీగా పోటీ

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 09**



పోటాపోటీగా ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష అభ్యర్థుల నామినేషన్లు జరిగాయి బలనిరూపణతో బలే పోటీ పడ్డారు దాంతో ఎన్నికల వేడెక్కిన ట్లయింది. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికల నామినేషన్ల పర్వం రసవత్తరంగా సాగింది. సంఘం పగ్గాలు చేప ట్టేందుకు పోటీపడు తున్న అభ్యర్థులు ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో పట్టణంలోని ఆర్యవైశ్యులలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అధ్యక్ష పదవికి బరిలో నిలిచిన నాయకులు తమ అనుచరగణంతో భారీ ఎత్తున తరలివచ్చి పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. కదం తొక్కిన మద్దతుదారులు.. అధ్యక్ష స్థానాన్ని దక్కించుకునేందుకు ఎవరికి వారు తమ వ్యూహాలకు పదును పెడుతూ ముందుకు సాగుతున్నారు నామినేషన్ల ఘట్టాన్నే బలనిరూపణకు వేదికగా మలుచుకున్నారు. అభ్యర్థులు తమ మద్దతుదారులు, సంఘ సభ్యులతో కలిసి భారీ ప్రదర్శనగా విచ్చేసి ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఒకరిని మించి మరొకరు అన్నట్లుగా ఇరువర్గాలు తమ బలాన్ని ప్రదర్శించడంతో కృతకృత్యులయారు. దీంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. గిద్దలూరులో ఆర్యవైశ్య సంఘానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా ఈ ఎన్నికలపై సర్వత్రా ఆసక్తి పెరిసింది ఆరంభంలోనే అభ్యర్థులు తమ బలాబలాలను ఈ స్థాయిలో ప్రదర్శించడంతో, ముమ్ముందు సాగే ప్రచార పర్వం మరింత హోరాహోరీగా మారనున్నట్లు స్పష్టమవుతోంది. ప్రతి ఓటూ కీలకంగా మారిన ఈ పోరులో, సంఘం సభ్యులు తుది తీర్పు ఎవరికి అనుకూలంగా ఇస్తారో వేచిచూడాల్సి ఉంది.

## రక్తదానం.. మహాదానం

### ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**బేస్తవారిపేట పెన్ పవర్ ఆగస్టు 9**

గిద్దలూరు నియోజకవర్గం బేస్తవారిపేట పట్టణంలోని న్యూ స్వప్న హోటల్ వారి ఆధ్వర్యంలో సత్వేలి క్రిష్ణయ్య యాదవ్ వారి కుమారుడు శివకృష్ణ రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని పరిశీలించి, రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక అనేకమంది ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇటువంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమాజ సేవలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన న్యూ స్వప్న హోటల్ ప్రొప్రైటర్ సత్వేలి క్రిష్ణయ్య యాదవ్ వారి కుమారుడిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, బేస్తవారిపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.





# ఆ కుర్రాడి వయసెంతన్నది అనవసరం.. భారత క్రికెట్‌కు దొరికిన ఆణిముత్యం: బ్రెట్ లీ

వైభవ్ సూర్యవంశీ వయసుపై చర్చ అనవసరమన్న బ్రెట్ లీ
భారత క్రికెట్‌కు దొరికిన అద్భుతమైన ఆటగాడని ప్రశంస
ఐపీఎల్‌లో భయంలేకుండా ఆడి అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్
ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్లను సైతం సమర్థంగా ఎదుర్కొన్నాడని కితాబు
భవిష్యత్తులో పేరు, అంచనాలను నిలబెట్టుకోవడం అతడికి సవాల్ అన్న మాజీ పేసర్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత యువ క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీపై ఆస్ట్రేలియా మాజీ దిగ్గజ పేసర్ బ్రెట్ లీ ప్రశంసల వర్షం కురిపించాడు. వైభవ్ వయసు చుట్టూ జరుగుతున్న చర్చ అనవసరమని, అతనిలో అపారమైన ప్రతిభ ఉందని, భారత క్రికెట్‌కు సుదీర్ఘకాలం సేవలు అందించగలడని అభిప్రాయపడ్డాడు. ఇటీవలే 'బీర్ బైసెప్స్' అనే యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ బ్రెట్ లీ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు."భారత్ బయట, ప్రపంచవ్యాప్తంగా అందరూ వైభవ్ వయసు నిజంగా 15 ఏళ్లేనా? అని చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ఇదే అతిపెద్ద టాకింగ్ పాయింట్. కానీ, అతడి వయసు ఎంతైతే నాకేంటి? 15 అయినా, 17 లేదా 18 అయినా పర్వాలేదు. ఈ కుర్రాడు అద్భుతంగా క్రికెట్ ఆడగలడు. భారత క్రికెట్‌కు దొరికిన గొప్ప ఆటగాడు. భవిష్యత్తులో అతను మరెన్నో గొప్ప విజయాలు సాధించబోతున్నాడు" అని బ్రెట్ లీ పేర్కొన్నాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ తన భయంలేని ఆటతీరుతో అందరి దృష్టిని ఆకర్షించాడు. బౌలర్ల పేరు, ప్రతిష్ఠలతో సంబంధం లేకుండా తనదైన శైలిలో భారీ షాట్లతో చెలరేగాడు. అతని అసాధారణమైన బ్యాట్ స్పీడ్, దూకుడైన బ్యాటింగ్ అతన్ని టోర్నమెంట్‌లోని యువ స్టార్లలో ఒకడిగా నిలబెట్టాయి. ఐపీఎల్‌లో కనబరిచిన ఈ అద్భుత ప్రదర్శనతోనే, అతనికి భారత టీ20 జట్టు నుంచి పిలుపు వచ్చింది. ఇంగ్లండ్‌తో సిరీస్‌లో పెద్దగా రాణించకపోయినా, జింబాబ్వే పర్యటనలో అద్భుతంగా పుంజుకుని 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. ఇది ఎటువంటి ఒత్తిడిలోనైనా రాణించగల అతని సామర్థ్యాన్ని తెలియజేసింది.వైభవ్ బ్యాటింగ్‌లోని పరిణతిని బ్రెట్ లీ ప్రత్యేకంగా ప్రశంసించాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో అతను చేసిన 97 పరుగుల ఇన్నింగ్స్‌ను గుర్తుచేసుకున్నాడు. "ఆ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్లు నిప్పులు చెరిగే బంతులు వేస్తుంటే, వైభవ్ ఏమాత్రం భయపడకుండా తన ముక్కు మీదుగా హుక్ షాట్లు ఆడాడు" అని కొనియాడాడు. అయితే, ఇంత చిన్న వయసులో అనూహ్యంగా వచ్చిన పేరు ప్రఖ్యాతులు, అంచనాలను తట్టుకుని నిలబడటమే అతడి ముందున్న అతిపెద్ద సవాల్ అని బ్రెట్ లీ అభిప్రాయపడ్డాడు.

# యశస్వి జైస్వాల్ కెరీర్‌ను కాపాడిన ఆ ఘటన.. బయటపెట్టిన రహానే

- 2022 దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో చోటుకున్న ఒక ఘటనను వెల్లడించిన రహానే
- స్లెడ్జింగ్ ఆపకపోవడంతో జైస్వాల్‌ను మైదానం వీడమని ఆదేశించిన కెప్టెన్
- రహానే చర్యతో 4 మ్యాచ్‌ల నిషేధ లేఖను చించేసిన మ్యాచ్ రిఫరీ
- ఈ ఘటన జైస్వాల్ కెరీర్‌కు మేలు చేసిందన్న రహానే
- ఆ ఫైనల్‌లో 265 పరుగులు చేసి జట్టును గెలిపించిన జైస్వాల్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత యువ సంచలనం యశస్వి జైస్వాల్ కెరీర్ ఆరంభంలోనే ఒక పెద్ద శిక్ష నుంచి ఎలా తప్పించుకున్నాడో సీనియర్ ఆటగాడు అజింక్యా రహానే తాజాగా వెల్లడించాడు. 2022 దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో జైస్వాల్‌పై నాలుగు మ్యాచ్‌ల నిషేధం పడకుండా తాను ఎలా అడ్డుపడ్డానో రహానే వివరించాడు.'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్'కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో రహానే ఆనాటి ఘటనను గుర్తు చేసుకున్నాడు. వెస్ట్ జోన్ కెప్టెన్‌గా ఉన్న తాను, సౌత్ జోన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పాడు. మ్యాచ్ సందర్భంగా యశస్వి జైస్వాల్, సౌత్ జోన్ బ్యాటర్ టి. రవి తేజను పదేపదే స్లెడ్జింగ్ చేశాడు. అంపైర్లు హెచ్చరించినా జైస్వాల్ తన ప్రవర్తన మార్చుకోలేదు. దీంతో పరిస్థితి చేయిదాటిపోతుందని భావించిన రహానే, కెప్టెన్‌గా జోక్యం చేసుకున్నాడు."నేను జైస్వాల్‌ను కాసేపు మైదానం విడిచి బయటకు వెళ్లమని చెప్పాను. ప్రశాంతంగా ఆలోచించుకుని మళ్లీ రమ్మని సూచించాను. నా చర్యను చూసిన మ్యాచ్ రిఫరీ వి. నారాయణన్ కుట్టి, అప్పటికే సిద్ధం చేసిన నాలుగు మ్యాచ్‌ల నిషేధ లేఖను చించివేశారు" అని రహానే తెలిపాడు. ఆ సమయంలో తన నిర్ణయం జైస్వాల్‌కు బాధ కలిగించినా, అది అతని కెరీర్‌ను కాపాడిందని రహానే అభిప్రాయపడ్డాడు.కాగా, అదే మ్యాచ్‌లో జైస్వాల్ 265 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. వెస్ట్ జోన్ ఆ ట్రోఫీని గెలుచుకుంది. ఆ తర్వాత 2023లో జైస్వాల్ భారత జట్టులోకి అరంగేట్రం చేసిన విషయం తెలిసిందే.

# బంగ్లాదేశ్‌తో 3 వన్డేలు, 3 టీ20లు.. కేంద్రం అనుమతి కోసం బీసీసీఐ ప్రయత్నం!



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ అభిమానులకు మరో ఉత్కంఠభరితమైన సిరీస్ చూసే అవకాశం రాబోతోందా? ఇటీవలి టీ20 వరల్డ్ కప్ వివాదాలు, భద్రతా కారణాల వల్ల రద్దయ్యేలా కనిపించిన భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ వైట్ బాల్ సిరీస్‌పై సస్పెన్స్ త్వరలోనే వీడబోతోంది. 3 వన్డేలు, 3 టీ20ల ఈ పరిమిత ఓవర్ల సిరీస్ నిర్వహణకు సంబంధించి భారత ప్రభుత్వ అనుమతి కోరడానికి బీసీసీఐ (దీజజ×) సిద్ధమైంది. మరోవైపు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (దీజదీ) అధ్యక్షుడు తమీమ్ ఇక్బాల్ టీమిండియాను తమ దేశానికి రప్పించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు.

**వివాదాల నుంచి మళ్లీ ఆశల వైపు:** ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ ప్రభుత్వం భద్రతా నెపంతో తమ జట్టును భారత్‌కు పంపడానికి నిరాకరించడంతో బీసీబీ, బీసీసీఐల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అయితే ఇటీవలి భౌగోళిక-రాజకీయ పరిణామాల వల్ల ఈ సిరీస్‌పై మళ్లీ ఆశలు చిగురించాయి. ప్రస్తుతం ఇరు జట్ల క్రికెట్ బోర్డులు నిరంతరం చర్చలు జరుపుతున్నాయి. దీంతో ఈ చర్చలు ఫలించి మళ్లీ సిరీస్ పట్టాలెక్కే అవకాశం క్లియర్ గా కనిపిస్తుంది.

ప్రత్యేక విండో: బంగ్లాదేశ్ బోర్డు ఈ సిరీస్ కోసం ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు ప్రత్యేక విండోను కేటాయించింది.

**కేంద్రం చేతిలోనే చివరి నిర్ణయం:** మేము ఈ సిరీస్‌పై పని చేస్తున్నాం.. బంగ్లాదేశ్ టూర్‌పై కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి, స్పష్టత కోరతాం.. ఆఖరి నిర్ణయం భారత్ సర్కార్‌దే అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

**భద్రతపై తమీమ్ ఇక్బాల్ హామీ:** బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు తమీమ్ ఇక్బాల్ మాట్లాడుతూ.. బంగ్లా అత్యంత సురక్షితమైన దేశం.. భారత్‌తో సిరీస్ అంటే ఇక్కడ ఫ్యాన్స్‌లో విపరీతమైన క్రేజ్ ఉంటుంది. టీమిండియా పర్యటన కోసం నా పరిధిలో అన్ని ప్రయత్నాలు చేస్తున్నాను అని తెలిపాడు.

# మ్యూజికల్ ప్రమోషన్ స్ట్రాటజీ.. ఆడియో, విజువల్ ఫీస్ట్ ఫిక్స్!



**ప్రకృతి పావని: ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ వర్ధమాన నటిగా మారింది**

భారతీయ చిత్రసీమలో తనదైన డ్యాన్స్ మూమెంట్స్‌తో కుర్రకారును ఊపేస్తున్న ఇద్దరు భామలు జాన్వీ కపూర్, శ్రీలీల మొదటిసారి ఒకే స్క్రీన్‌ను పంచుకోబోతున్నారు. ఉమేష్ బిస్త్ దర్శకత్వంలో రూపుదిద్దుకోనున్న ఓ హిందీ రొమాంటిక్ థ్రిల్లర్ చిత్రంలో వీరిద్దరూ కలిసి నటించనున్నారు. దేశంలోనే టాప్ క్లాస్ డ్యాన్సర్లుగా పేరు తెచ్చుకున్న ఈ ఇద్దరు గ్లామర్ క్వీన్స్ ఒకే సినిమాలో కనిపించబోతుండటంతో ఆడియో మరియు విజువల్ పరంగా ప్రేక్షకులకు పూనకాలు తెప్పించే విందు దక్కడం ఖాయంగా కనిపిస్తోంది. ఆ విశేషాలు చూద్దాం..

**ఒకే ఫ్రేమ్‌లో ఇద్దరు డ్యాన్స్ క్వీన్స్:**
శ్రీలీల తన ఎనర్జిటిక్ డ్యాన్స్ స్టెప్పులతో సౌత్‌లో ఇప్పటికే ఊపు ఊపేస్తుండగా, జాన్వీ కపూర్ తన గ్రేస్‌ఫుల్ మూమెంట్స్‌తో బాలీవుడ్‌ను ఏలుతోంది. ఇప్పుడు వీరిద్దరి కాంబినేషన్‌లో డ్యాన్స్ నంబర్స్ మరియు చార్ట్‌బస్టర్ సాంగ్స్ రాబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

**మ్యూజికల్ చార్ట్‌బస్టర్ స్కోప్.. ప్రమోషన్ స్ట్రాటజీ:**
ఈ చిత్రాన్ని బాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు ఏక్తా కపూర్, గునీత్ మోంగా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ బిగ్ ప్రొడ్యూసర్స్ కాంబినేషన్ కావడం వల్ల సినిమా ప్రమోషన్లకు డ్యాన్స్ అండ్ మ్యూజికల్ ఆల్బమ్‌నే ప్రధాన అస్త్రంగా వాడుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక ఆడియో రిలీజ్ నుంచే మాస్ పాటలు, స్పెషల్ డ్యాన్స్ నంబర్లతో సోషల్ మీడియాను, యూట్యూబ్‌ను షేక్ చేసేలా వినూత్న మ్యూజికల్ ప్రమోషన్ స్ట్రాటజీని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

**ముక్కోణపు ప్రేమకథగా ఉత్కంఠభరితమైన లైన్:**
ఇద్దరు అందాల భామలు ఒకే పురుషుడిపై ప్రేమను పెంచుకోవడం, వారి మధ్య ఏర్పడే మానసిక సంఘర్షణ, అసూయ మరియు ఆధిపత్య పోరు నేపథ్యంలో ఈ రొమాంటిక్ థ్రిల్లర్ సాగనుంది. ఇక రొమాన్స్, మిస్టరీ మరియు ఊహించని మలుపులతో కథ నడుస్తుంది.ఇక శ్రీలీలకు బాలీవుడ్‌లో ఇది ఒక పెద్ద మైలురాయి కాగా, సరైన సక్సెస్ కోసం చూస్తున్న జాన్వీకి ఈ ప్రాజెక్ట్ ఎంతో ముఖ్యం కానుంది.





**హీరో ఎవరనేదే ఇప్పుడు అసలు ఆసక్తి:**
నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుండగా, హీరోయిన్లను ఖరారు చేసిన మేకర్స్ ప్రస్తుతం హీరో వేటలో ఉన్నారు. బాలీవుడ్‌కు చెందిన కొందరు యంగ్ అండ్ పాపులర్ స్టార్స్‌ను ఈ పాత్ర కోసం పరిశీలిస్తున్నారు. ఇక ఇద్దరు టాప్ డ్యాన్సర్ల మధ్య నటించే ఆ అదృష్టవంతుడైన యంగ్ హీరో ఎవరనేది ప్రస్తుతం బిగ్ సస్పెన్స్‌గా మారింది.

**స్క్రీన్‌పై అదిరిపోయే జాతర:**
ఉమేష్ బిస్త్ తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్ కథాంశంతో పాటు మ్యూజిక్, డ్యాన్స్ పరంగా సంచలనం సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. ఇక ఏక్తా కపూర్, గునీత్ మోంగా కాంబినేషన్ తెస్తున్న ఈ మ్యూజికల్ విజువల్ థ్రిల్లర్ థియేటర్లలో ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందో చూడాలి.



**కియారా అద్వానీ: 'ఫగ్లీ' నుండి 'టాక్సిక్' వరకు -- ఒక తార ప్రయాణం**

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com